

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

సోమవారం 28 జులై 2025 పేజీలు 8


## విద్యార్థుల భవిష్యత్తే లక్ష్యంగా పనిచేయాలి

### - ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

**మహబూబ్ నగర్,మేజర్ న్యూస్:** విద్యార్థుల భవిష్యత్తే లక్ష్యంగా పనిచేయాలని జికె ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాల యాజమాన్యానికి ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి సూచించారు. నియోజకవర్గంలోని ధర్మాపూర్ శివార్ లోని ఆల్ మదినా ఎడ్యుకేషనల్ సొసైటీ వారి ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటైన జికె ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఎడ్యుకేషన్ ఈస్ మోస్ట్ పవర్ ఫుల్ వెపన్ విచ్ యు కెన్ యూస్ టు చైన్జ్ ది వరల్డ్" అన్న, నెల్సన్ మండేలా గారి మాటలను ప్రతి క్షణం మనం గుర్తు తెచ్చుకోవాలన్నారు. ఏదేశమైనా అభివృద్ధి చెందాలంటే విద్య ఒక్కటే ఆధారమని, అందుకే భారతదేశంలో నిజమైన అభివృద్ధి జరగాలంటే కేవలం మన పిల్లలకు నాణ్యమైన విద్యను అందించినప్పుడే సాధ్యం అవుతుంది అని ఆయన స్పష్టం చేశారు. విద్యాభివృద్ధికి తాను ఏస్థాయిలో అయినా పనిచేయడానికి సిద్ధంగా ఉన్నానన్నారు . వలసల జిల్లాగా పేరున్న మన మహబూబ్ నగర్ ఎడ్యుకేషనల్ హబ్ గా అభివృద్ధి చెందాలంటే అందుకు అందరి సహాయ సహకారాలు అవసరమని, అందుకోసం ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలు మహబూబ్ నగర్ కు తరలివస్తేనే సాధ్యం అవుతుంది అని ఆయన స్పష్టం చేశారు. ఒక నిబద్ధతతో విద్యాభివృద్ధికి ఆల్ మదీనా ఎడ్యుకేషనల్ సొసైటీ ఎంతో సేవ చేసిందని, సొసైటీ ఆధ్వర్యంలో దశాబ్దాలుగా బీఈడీ, ఎంఈడి కోర్సులు విజయవంతంగా నిర్వహిస్తూ, ఎందరికో విద్యాదానం చేశారని ఆయన గుర్తు చేశారు. ఆల్ మదీనా ఎడ్యుకేషనల్ సొసైటీ వార్షికోత్సవం సందర్భంగా పేద పిల్లలకు మంచి విద్యను అందివ్వాలని తాను సూచించానని, అతి కొద్ది సమయంలోనే జికె ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాల ఏర్పాటుకు బీజం పడిందని, ఇది మహబూబ్ నగర్ విద్యాభివృద్ధికి శుభపరిణామం అని అన్నారు. జికె ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాల అతి త్వరలోనే విశ్వవిద్యాలయంగా ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. కొత్త ఇంజనీరింగ్ కళాశాలల ఏర్పాటుకు ముఖ్యమంత్రి ముందుగా ఆసక్తి చూపలేదన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో చదువుతున్న విద్యార్థులకు స్కిల్ డెవలప్మెంట్ లో నాణ్యమైన నైపుణ్య శిక్షణ ఇవ్వాలంటే, తప్పక గ్రామీణ ప్రాంతాల్లో ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటు అవసరం ఉందని ముఖ్యమంత్రి ని ఒప్పించి సాధించిన కళాశాల ఇది అని, దీనిని మనం కాపాడుకొని, భావితరాలకు మంచి భవిష్యత్తు అందించాలని ఆయన సూచించారు. మహబూబ్ నగర్ లో




ఉన్న వలసలను ఆపాలని ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి పెట్టినట్లు ఆయన చెప్పారు. రాష్ట్రంలో విద్యాభివృద్ధికి అత్యధిక సంఖ్యలో నిధులు కేటాయిస్తూ విద్యావ్యవస్థను గాడిలో పెట్టేందుకు నిరంతరం కృషి చేస్తున్నారని, వేల సంఖ్యలో ఉపాధ్యాయ నియామకాలను చేపట్టి మూతపడుతున్న పాఠశాలలకు ముఖ్యమంత్రి ఊపిరి పోశారని, తెలంగాణను విద్యా తెలంగాణగా మారుస్తున్నారన్నారు. చదువుకోవాలనుకొనే ప్రతి తెలంగాణ బిడ్డకు అనేక అవకాశాలు కల్పించేందుకు ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఒక విజన్ తోటి ముఖ్యమంత్రి పాలన సాగిస్తున్నారని, వారితో పాటు మనం కూడా అభివృద్ధిలో భాగం కావాలని పిలుపునిచ్చారు. రేవంత్ ఆశీస్సులతో కేవలం ఒక్క సంవత్సరంలోనే ఐఐఐటి కళాశాల, పాలమూరు యూనివర్సిటీలో లా కళాశాల, ఇంజనీరింగ్ కళాశాల, ఇప్పుడు జేకే ఇంజనీరింగ్ కళాశాల మంజూరు చేయడం జరిగిందని ఆయన గుర్తు చేశారు. ఈ కళాశాల కేవలం మైనారిటీ నీకోసమే కాదని అన్ని వర్గాలకు చెందిన విద్యార్థులు ఇక్కడ మంచి విద్యను అభ్యసించవచ్చు అని ఆయన స్పష్టం చేశారు. ఇక్కడ ఎలాంటి పక్షపాతానికి తావులేకుండా, రాజకీయాలకు అతీతంగా మెరిట్ కు ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన సూచించారు. జికె ఇంజనీరింగ్ కళాశాల రానున్న 10 సంవత్సరాలలో, అలిగడ్ లోని జామియా మిల్లియా ఇస్లామియా విశ్వవిద్యాలయం స్థాయికి ఎదగాలి అని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వినోద్ కుమార్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, సిజే బెనహార్ , మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ షబ్బీర్ అహ్మద్, అజ్మత్ అలి, అవేజ్, గులాం జహీర్, షా ఫైసల్, అజిమ్, బాసిత్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు మరియు జికె ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాల కార్యదర్శి ఇంతియాజ్ పాల్గొన్నారు.

## గొర్రెల మందపై చిరుత దాడి

### - చిరత దాడిలో గాయాలైన వారిని పరమర్శించిన జిల్లా కలెక్టర్





**కోయిల్ కొండ మేజర్ న్యూస్:** మండలంలో ఉన్న కొత్తలాబాదు గ్రామపంచాయతీ సమీపంలో ఉన్న గొర్రెల మందపై శుక్రవారం 8 గంటలకు గొర్రెల మందపై చిరుత దాడి చేసిన సంఘటన చోటు చేసుకుంది. సంఘటన స్థలానికి చేరుకున్న ఎస్సై తిరుపాజీ తెలిపిన వివరాలు వివరాలుఇలా ఉన్నాయి. చిరుత దాడిలో ఐదు గొర్రెలు మృతి చెందాయి అని తెలియజేశారు. అదేవిధంగా చిరుత పులి ఇద్దరిపై దాడి చేయడంతో వారికిగాయాలు కావడంతో చికిత్స కొరకు జిల్లా ఆసుపత్రికి తరలించడం జరిగింది అని తెలిపారు. చికిత్స పొందుతున్న మైబన్న, చెన్నారెడ్డిని జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి ప్రమర్శించారు. మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లకు జిల్లా కలెక్టర్ సూచించారు. చిరుతను బంధించాలని ఫారెస్ట్ అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

## ఉయ్యాలవాడ గురుకుల పాఠశాల ఘటనపై కఠిన చర్యలు

### - జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

**నాగర్ కర్నూల్, మేజర్ న్యూస్:** నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని ఉయ్యాలవాడలో ఉన్న మహాత్మా జ్యోతిబా పూలే బాలికల గురుకుల పాఠశాలలో 26-07-2025 రాత్రి భోజనం చేసిన అనంతరం విద్యార్థినులు అస్వస్థతకు గురైన ఘటనపై జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ప్రాథమిక విచారణ ఆధారంగా క్యాటరింగ్ కాంట్రాక్టును రద్దు చేస్తూ, డిప్యూటీ వార్డెన్‌పై శాఖాపరమైన చర్యలు చేపట్టడం జరుగుతుందని ఆయన తెలిపారు. పాఠశాల సమర్థవంతమైన నిర్వహణ కోసం త్వరలోనే కొత్త ప్రిన్సిపల్‌ను నియమించనున్నట్లు వెల్లడించారు.విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించడానికి అవసరమైన అన్ని చర్యలను జిల్లా యంత్రాంగం చేపట్టిందని కలెక్టర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

## విద్యార్థులకు పూర్తిస్థాయిలో అండగా ఉంటాం

- నిర్లక్ష్యం వహించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం. - నాగర్ కర్నూల్ శాసనసభ్యులు డాక్టర్ కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి
- ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పటిష్ట చర్యలు తీసుకుంటాం అదనపు కలెక్టర్ పి అమరేందర్
- ఉయ్యాలవాడ గురుకుల పాఠశాల బాలికల ఆరోగ్యం నిలకడగా ఉంది, వైద్యుల వెల్లడి

**నాగర్ కర్నూల్, మేజర్ న్యూస్:** నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని ఉయ్యాలవాడలో ఉన్న మహాత్మాజ్యోతిబా పూలే బాలికల గురుకుల పాఠశాలలో రాత్రి భోజనం చేసిన తర్వాత విద్యార్థినులు అస్వస్థతకు గురయ్యారు. దీంతో 50 మంది బాలికలను పాఠశాల సిబ్బంది నాగర్ కర్నూల్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం విద్యార్థులందరి పరిస్థితి నిలకడగా ఉన్నదని వైద్యులు వెల్లడించారు. 50 మంది డిశ్చార్జి అవగా, ఇంకా 10 మంది చికిత్స పొందుతున్నారని తెలిపారు. పూర్తిగా తోడుకోని పెరుగు తినడం వల్లే విద్యార్థులు అస్వస్థతకు గురైనట్లు గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ తెలిపారు. విద్యార్థుల పూర్తి స్థాయి వైద్య వివరాల అనంతరం డిస్చార్జ్ కానున్నట్లు ప్రిన్సిపల్ లలిత తెలిపారు. నాగర్ కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థులను పరామర్శించిన నాగర్ కర్నూల్ జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్, నాగర్ కర్నూల్ శాసనసభ్యులు డాక్టర్ కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి జిల్లా అదనపు కలెక్టర్లు పి అమరేందర్, దేవ సహాయం, డిఎంహెచ్ఓ స్వరాజ్యలక్ష్మి ఆసుపత్రికి సందర్శించి విద్యార్థులకు ఉన్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులకు అదనపు కలెక్టర్ సూచించారు. విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిపై వైద్యులతో ఆరా తీశారు. విద్యార్థుల ఆరోగ్యం నిలకడగా ఉందని ఎలాంటి ఇబ్బందీ లేదని వైద్యులు ఈ సందర్భంగా తెలిపారు. ఈ సందర్భంగా నాగర్ కర్నూల్ శాసనసభ్యులు మాట్లాడుతూ..విద్యార్థులకు అందించే భోజనం పట్ల నిర్లక్ష్యం వహించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని నాగర్ కర్నూల్ శాసనసభ్యులు డాక్టర్ కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు పూర్తిస్థాయిలో అండగా ఉంటుందని, మేము విద్యార్థుల ఆరోగ్యం పట్ల తల్లిదండ్రులుగా వ్యవహరిస్తామని, విద్యార్థుల పట్ల మెరుగైన వస్తువులు కల్పించేందుకు కృషి చేస్తున్నామని, విద్యార్థుల పట్ల ఎవరైనా నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. విద్యార్థుల ఆరోగ్యం నిలకడగా ఉందని, ఎలాంటి ఇబ్బందీ లేదని, రెండు మూడు గంటల్లో విద్యార్థులు పూర్తిస్థాయిలో ఆరోగ్యవంతంగా ఆసుపత్రి నుంచి డిస్చార్జ్ అవుతారని, విద్యార్థులకు అన్ని విధాల సహాయ సహకారాలు అందించేందుకు



తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందని తల్లిదండ్రులు ఎవరు అధైర్య పడాల్సిన అవసరం లేదని ఎమ్మెల్యే సందర్భంగా తల్లిదండ్రులకు భరోసా ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం వహిస్తే ఎట్టి పరిస్థితుల్లో సహించబోమని, ఆయన స్పష్టం చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆయన ఆదేశించారు.

మిగతా 2లో

సూర్య
www.suryaa.com
సోమవారం
28 జులై 2025

## విద్యార్థులకు పూర్తిస్థాయిలో అండగా ఉంటాం

(మొదటిపేజీ తరువాయి)



అదనపు కలెక్టర్ పి అమరేందర్ మాట్లాడుతూ....శనివారం రాత్రి గురుకుల పాఠశాలలో విద్యార్థుల అస్వస్థకు గురైన ఘటనపై పూర్తిస్థాయిలో విచారణ జరిపించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని అదనపు కలెక్టర్ వెల్లడించారు. విద్యార్థుల ఆరోగ్యానికి ఎలాంటి ఇబ్బందులు లేదని పూర్తిస్థాయిలో ఆరోగ్యవంతంగానే ఉన్నారని వైద్యులు వెల్లడించినట్లు ఆయన తెలిపారు. విద్యార్థుల అస్వస్థ గల కారణాలను తెలుసుకునేందుకు వివిధ రకాల ఆహార పదార్థాలను, త్రాగునీటిని పరీక్షలకు శాంపిల్ కు పంపించడం జరిగిందని, నివేదికలో అందిన తర్వాత బాధ్యులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లాలో మరలా ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పటిష్ట చర్యలు చేపట్టనున్నట్లు ఆయన వెల్లడించారు. విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిపై పూర్తి నివేదికలను పరిశీలించనున్నట్లు ఆయన తెలిపారు. గురుకుల బీసీ వెల్ఫేర్ సెక్రెటరీ సైదులు గురుకుల పాఠశాలను తనిఖీ చేసి విద్యార్థులకు అందించిన ఆహార పదార్థాల శాంపిళ్లను సేకరించారు. అదనపు బీసీ వెల్ఫేర్ అధికారి శ్రీరాములు తదితరులు ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు ఉన్నారు.

## రేషన్ డీలర్ల సమస్యలు పరిష్కరించండి



**ఐజ మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా రేషన్ డీలర్ల సంఘం ఆధ్వర్యంలో తమ రేషన్ డీలర్ల సమస్యలు పరిష్కరించాలంటూ మహబూబ్నగర్ పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణమ్మ కు ఆదివారం రోజున గద్వాలకు చేరుకున్న అరుణమ్మకు అందజేశారు. ఈ వినతి పత్రంలో వారు పేర్కొన్న అంశాలు కేంద్ర ప్రభుత్వ రాష్ట్ర ప్రభుత్వం మార్జిన్ అమౌంటు హెడ్ ఆఫీస్ సిసిఎస్ హైదరాబాద్ నుండి విడుదల చేయించాలి, మా జిల్లాలో ఉన్న 4 ఎంఎల్ఎస్ పాయింట్లో ఎలక్ట్రానిక్ ప్రింటెడ్ వే బ్రిడ్జిలు ఏర్పాటు చేయించాలి, ఒక శాతం తరుగు ఇవ్వాలి ప్రతినెల ఈపాస్ నుంచి తొలగించాలి, డీలర్ చనిపోతే దహన సంస్కారాలకు 50 వేల రూపాయలు తక్షణమే చెల్లించాలి, గౌరవ వేతనం ప్రకటించాలి, హమాలీ చార్జీలను డీలర్లు కాకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు భరించాలి అని వివిధ సమస్యలను వినతిపత్రంలో పేర్కొన్నారు. వినతిపత్రం అందుకున్న పార్లమెంట్ సభ్యురాలు అరుణమ్మ మీ సమస్యలు ఉన్నతాధికారి దృష్టికి తీసుకెళ్లి సాధ్యమైనంత త్వరగా పరిష్కారం అయ్యే విధంగా చూస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్ల సంఘం ఉపాధ్యక్షుడు రాముడితో పాటు రేషన్ డీలర్లు ఉన్నారు.

## జన విజ్ఞాన వేదికలో చేరండి



**గద్వాల టౌన్ మేజర్ న్యూస్:** మేధావులు, విద్యావంతులు జనవిజ్ఞాన వేదికలో చేరాలని రాష్ట్ర ఉపాధ్యక్షులు జితేందర్ ఓ ప్రకటనలో కోరారు. ఆదివారం గద్వాల పట్టణంలోని ఓ ప్రైవేటు సంస్థలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సమాజంలో అనేక మూఢనమ్మకాలు, అనేక అశాస్త్రీయ భావాలు ప్రచారంలో ఉన్నాయని, వాటి వల్ల ప్రజలకు, సమాజానికి ఆర్థికంగా, సామాజికంగా ఎంతో నష్టపోతున్నారన్నారు. వీటిని నివారించాలంటే ప్రజల్లో శాస్త్రీయ అవగాహన పెరగడం చాలా అవసరమని నేడు గుండెను తీసి కృత్రిమ గుండెను అమరుస్తున్న కాలంలో చంద్రునిపై కాలు మోపుతున్న సమయంలో ఇంకా మూఢనమ్మకాలతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. దీనికి కారణం ప్రజలలో ఆరోగ్యంపై సరైన అవగాహన లేకపోవడం, సరైన ఆరోగ్య వసతులు లేకపోవడం వలన ప్రజలు మూఢనమ్మకాల వైపు చూస్తున్నారని కావున మేధావులు, విద్యావంతులు జన విజ్ఞాన వేదికలో చేరాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఋషిరాజు, ప్రధాన కార్యదర్శి పరంజ్యోతి, జిల్లా నాయకులు ఉప్పల శ్రీనివాస్ రెడ్డి, ఉప్పేరు నరసింహ పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ గోడ పత్రికను ఆవిష్కరించిన

### జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత



**గద్వాల ప్రతినిధి మేజర్ న్యూస్:** గట్టు మండలం ముచ్చోనిపల్లి గ్రామంలో ఈనెల 30న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ గోడ పత్రికను జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత. గద్వాల పట్టణ మున్సిపల్ మాజీ చైర్మన్ బి.ఎస్.కేశవ్ కలిసి పట్టణంలోని పంక్షన్ హాలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో శెట్టి ఆత్మకూరు లక్ష్మణ్, గోనుపాడు శ్రీనివాస్ గౌడ్, పెద్దపల్లి అల్వాల రాజశేఖర్ రెడ్డి, జయకృష్ణ, కమ్మరి రాము,వడ్డే కృష్ణ,జగదీష్, అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కమీటీ సభ్యులు తదితరులు ఉన్నారు.

# బీజేపీతోనే నడిగడ్డ అభివృద్ధి సాధ్యం

**- గద్వాలలో బీజేపీ పార్టీ ముఖ్య కార్యకర్తల సమ్మేళనం.**

**- పాల్గొన్న బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు,ఎంపీ. డీకే.అరుణ.**





**గద్వాల టౌన్ మేజర్ న్యూస్:** బిజెపి పార్టీతోనే నడిగడ్డ అభివృద్ధి సాధ్యమని బిజెపి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు అన్నారు. గద్వాల పట్టణంలోని ఎస్.వి ఈవెంట్ హాల్లో జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు ఆధ్వర్యంలో జరిగిన ముఖ్య నాయకుల సమావేశానికి రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు, మహబూబ్ నగర్ పార్లమెంటు సభ్యురాలు డి.కె.అరుణ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారికి బిజెపి పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు మాట్లాడుతూ....కాంగ్రెస్ పార్టీ మాటలు చెప్పే పార్టీనే తప్పా చేతుల ప్రభుత్వం కాదని,ఆరు గ్యారంటీల పేరుతో ప్రజలను మోసం చేస్తున్నారని,రైతుబంధు 15వేలు ఇస్తానని చెప్పి 19నెలలు గడుస్తున్నా స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని 6వేలు వేస్తున్నారని అన్నారు. గ్రామంలో కాంగ్రెస్ పార్టీని నమ్మడం లేదని కేవలం స్థానిక సంస్థల ఎన్నికల కోసం బీసీ రిజర్వేషన్ అని,రైతుబంధు అని ,రుణమాఫీ అంటూ ప్రజలను మభ్యపెడుతున్నారన్నారు. ఒక్కసారి స్థానిక సంస్థల ఎన్నికలు అయిపోయిన తర్వాత మళ్లీ రైతులను, ప్రజలను ఏమాత్రం పట్టించుకోరని తెలిపారు. తెలంగాణ వచ్చింది భారతీయ జనతా పార్టీ మద్దతుతోనేనని ,కానీ తెలంగాణ కుటుంబ పాలన చేతిలో కాదన్నారు.తెలంగాణ అభివృద్ధి చెందాలంటే డబుల్ ఇంజన్ సర్కార్ బిజెపి పార్టీ అధికారంలోకి రావాలని 2028లో తెలంగాణలో బిజెపి పార్టీ కైవసం చేసుకుంటుందని దానికి స్థానిక సంస్థలలో బిజెపి నాయకులు పెద్ద ఎత్తున గెలిచి రాబోయే ఎన్నికలలో గెలవడానికి విజయానికి బాటలు వేయాలని అన్నారు.కాంగ్రెస్ పార్టీని నమ్మడానికి ప్రజలు సిద్ధంగా లేరని ఇచ్చిన హామీలు నెరవేర్చలేక చెయ్ పార్టీ వాళ్ళు చేతులు ఎత్తేశారని ఎద్దేవా చేశారు. ఈ సందర్భంగా ఎంపీ. డి.కె. అరుణ మాట్లాడుతూ...ప్రజా సమస్యలు తెలుసుకునేందుకే ప్రెసిడెంట్ గా ఎన్నికైన వెంటనే రామచంద్రరావు జిల్లా పర్యటనలకు సిద్ధమయ్యారని,స్థానిక సంస్థల ఎన్నికలు సమీపస్తున్న తరుణంలో రాష్ట్ర అధ్యక్షుడు పర్యటనలు పెట్టుకోవడం సంతోషకరమన్నారు. దేశంలో తిరుగులేని నాయకుడు మన ప్రధాని నరేంద్ర మోదీ అని,అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా మోదీ ముందుకు వెళ్తున్నారని తెలిపారు.రైతులకు కిసాన్ సమ్మాన్ నిధులు,నిరుపేదలకు 6కిలోల బియ్యం,రైతులకు అవసరం అయినా ఎరువులను తక్కువ ధరలకు అందిస్తున్న ఏకైక ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం బిజెపిదే అని అన్నారు.ఏడాదికి ఎకరాకు 21వేల వరకు సబ్సిడీ ఇస్తున్న ఘనత మోదీ ప్రభుత్వానిదని,కేంద్ర ప్రభుత్వం రైతులకు గిట్టుబాటు ధరలు అందించడమే గాక, ఎం.ఎస్.పి ని అమలు చేస్తూ వెయ్యి రూపాయలు పెంచిన ఘనత మోడీదేనని,రైతులు అమ్ముకునే ధాన్యానికి ప్రతి రూపాయి కేంద్రం ప్రభుత్వం ఇస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం చేస్తున్న పనులనుబిజెపి పార్టీ కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు సమిపిస్తున్న తరుణంలో కార్యకర్తలు అంతా ప్రజల్లోకి వెళ్ళాలని కోరారు.చిరు వ్యాపారులకు రుణాలు, మహిళకు ముద్రలోన్స్, విశ్వకర్మ లోన్స్ వంటి పథకాలు ప్రజల సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.తెలంగాణ సహా దేశమంతా కాషాయ ప్రభుత్వమే రాబోతోందని,తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాలలో కూడా డబల్ ఇంజన్ సర్కారు రాబోతుందని,మోదీ వికసిత్ భారత్ సంకల్పంతో బీజేపీ, మోదీతోనే సాధ్యం అవుతుందన్నారు. అందుకే మనం ఈ పార్టీని క్షేత్ర స్థాయి నుంచి బలోపేతం చేసుకోవాలని,కార్యకర్తలు గట్టిగా పని చేస్తే సాధించలేనిది ఏమి లేదన్నారు.పార్లమెంట్ ఎన్నికల్లో 20 వేల మెజారిటీ ఇచ్చి ఇక్కడ బీజేపీ పార్టీ ఉందని నిరూపించారని గుర్తు చేశారు.ఇప్పుడున్న కొందరు నేతలు ఎన్ని కండువాలు మారుస్తున్నారో అందరికి తెలుసని,కేవలం వారు కుర్చీల కోసమే కొట్లాడుతూ నడిగడ్డ అభివృద్ధిపై ఏమాత్రం దృష్టి పెట్టడం లేదని అన్నారు. 2013 నుంచి ఇప్పటి వరకు ఏ ఒక్క ప్రాజెక్ట్ పూర్తి కాలేదని,కాంగ్రెస్ పార్టీ ప్రజలకోసం చేసింది ఏమి లేదని,నడిగడ్డలో ఆర్డీఎస్, నెట్టెంపాడు ప్రాజెక్టులు పూర్తి చేయడం కాలేదని,గద్వాల ప్రాంతంలో రోడ్లు, నిరుపేదలకు ఇల్లు లేవని, నడిగడ్డకు ఎవరు ఏం చేసారో ప్రజలందరికి తెలుసన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ఎక్కడుంది అన్నోళ్లకు.. పార్లమెంట్ ఎన్నికల్లో 20 వేల మెజారిటీ ఇచ్చి కార్యకర్తలు పార్టీ సత్తా నిరూపించారని,అలాగే ఈసారి స్థానిక సంస్థల ఎన్నికల్లో కార్యకర్తలంతా కలిసి కట్టుగా పని చేసి,సర్పంచులు, మున్సిపాలిటీలు, జడ్పీటీసీల స్థానాలను గెలుచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఇంచార్జ్ డికె .స్నిగ్ధారెడ్డి,ఎంపీ నాగర్ కర్నూల్ పోటీ చేసిన అభ్యర్థి భరత్ ప్రసాద్,రాష్ట్ర మైనార్టీ మోర్చా అధ్యక్షుడు అప్సర్ పాషా,మాజీ జిల్లా అధ్యక్షుడు రామచంద్ర రెడ్డి,రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ బండల వెంకట్రాములు,అక్కల రమాదేవి, జయలక్ష్మీ,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎంఎస్. రెడ్డి,అసెంబ్లీ పోటీ అభ్యర్థులు బలిగేరా శివారెడ్డి, రాజగోపాల్,జిల్లా మహిళ మోర్చా అధ్యక్షురాలు క్రిష్ణవేణి, పట్టణ అధ్యక్షురాలు రజక జయశ్రీ బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఎరువుల విషయంలో కాంగ్రెస్ తీవ్ర నిర్లక్ష్యం

**- 12.02 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను కేంద్రం సరఫరా.**



**గద్వాల టౌన్ మేజర్ న్యూస్:** ఎరువుల విషయంలో కాంగ్రెస్ పార్టీ తీవ్ర నిర్లక్ష్యం చేసిందని, వారి వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడం కోసం కేంద్ర ప్రభుత్వంపై నిందలు వేస్తుందని గద్వాల పట్టణంలోని జిల్లా పర్యటన సందర్భంగా బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్ర రావు, మహబూబ్ నగర్ ఎంపీ.డీకే. అరుణతో కలిసి జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...నల్లగొండ, సూర్యపేట, మహబూబ్ నగర్, నారాయణపేట్, గద్వాల, వనపర్తి, నాగర్ కర్నూల్ తర్వాత ఖమ్మం, కొత్తగూడెం, మహబూబాబాద్ జిల్లాల్లో పర్యటనలు జరుగుతున్నాయని అదే సందర్భంలో గద్వాల జిల్లా పర్యటనకు రావడం జరిగిందన్నారు. గద్వాల కాటన్ సీడ్ ఉత్పత్తిలో కీలకంగా నిలుస్తోందని,కానీ ఇక్కడ రైతులకు సాగునీటి సదుపాయం, రాష్ట్ర ప్రభుత్వం నుంచి అవసరమైన మద్దతు అందడం లేదని,రాష్ట్ర ప్రభుత్వం తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి ఇతరులపై నిందలు మోపుతోందని,యూపీఏ పాలనలో రైతులు ఎరువుల కోసం రోజుల తరబడి క్యూలైన్లలో నిల్చోవాల్సి వచ్చేదని,అప్పట్లో యూరియా కొరతతో రైతులు ఇబ్బందులు ఎదుర్కొన్నారని క్యూలైన్లలో పోలీసులు లాఠీచార్జ్లు చేసేవారని కానీ మోదీ ప్రభుత్వం వచ్చాక, ఇంపోర్టెడ్ యూరియాను అందుబాటులోకి తెచ్చిందని తెలిపారు. తెలంగాణకు అవసరమైన 9.5 లక్షల మెట్రిక్ టన్నుల కంటే ఎక్కువగా, 12.02 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను కేంద్రం సరఫరా చేసిందని, ఇది అవసరానికి మించి 2.5 లక్షల మెట్రిక్ టన్నుల అదనపు సరఫరా చేసిందని, అయినప్పటికీ రాష్ట్రంలో యూరియా కొరత ఉందంటూ కొంతమంది దుష్ప్రచారం చేస్తున్నారు. రేవంత్ రెడ్డి కేంద్రమంత్రి జేపీ నడ్డానున కలిసినప్పుడు తెలంగాణకు అవసరమైన యూరియాను కేంద్రం పూర్తిగా పంపిణీ చేస్తోందని చెప్పడం జరిగిందని,అయితే కేంద్రం తెలంగాణకు అవసరమైన మేరకు యూరియా పంపుతున్నప్పటికీ మార్కెట్లో యూరియా కొరత ఎందుకు ఏర్పడిందని దీనిపై దర్యాప్తు చేయాలని కూడా రేవంత్ రెడ్డిని కోరడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం దళారులకు అనుకూలంగా వ్యవహరిస్తూ, ఎరువులను బ్లాక్ మార్కెట్కు తరలేలా ప్రోత్సహిస్తోందని,ఈ ప్రభుత్వం రైతులను తప్పుదారి పట్టిస్తూ కేంద్ర ప్రభుత్వంపై తప్పుడు ఆరోపణలు చేస్తోందని,కానీ అసలు కారణం రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యమే అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ఎరువుల కొరత తెలంగాణలోనే ఎందుకు వస్తోంది? ఈ అంశంపై వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చర్చకు సిద్ధమా? సమాధానం చెప్పాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎరువుల విషయంలో తీవ్ర నిర్లక్ష్యం చేసిందని,రైతుల జీవితాలతో చెలగాటమాడిందని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ నాయకులను రైతులు నిలదీయాలని,ఎరువులు ఎక్కడికి పోయాయని ప్రశ్నించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఇంచార్జ్ డికె .స్నిగ్ధా రెడ్డి,జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు, ఎంపీ నాగర్ కర్నూల్ పోటీ చేసిన అభ్యర్థి భరత్ ప్రసాద్,రాష్ట్ర మైనార్టీ మోర్చా అధ్యక్షుడు అప్సర్ పాషా,మాజీ జిల్లా అధ్యక్షుడు రామచంద్ర రెడ్డి,రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ బండల వెంకట రాములు,అక్కల రమాదేవి, జయ లక్ష్మీ,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎంఎస్.రెడ్డి, బలిగేరా శివారెడ్డి, రాజగోపాల్,జిల్లా మహిళ మోర్చా అధ్యక్షురాలు క్రిష్ణవేణి, పట్టణ అధ్యక్షురాలు రజక జయశ్రీ తదితరులు పాల్గొన్నారు.

### మోడం పల్లి ఎల్లమ్మ తల్లి దేవాలయ నిర్మాణానికి 50,000 లవిరాళం మాజీ ఎంపిటిసి బాలయ్య



**తెలకపల్లి మేజర్ న్యూస్ :** తెలకపల్లి మండల పరిధిలోని అనంతసాగర్ శివారులో గల మోడం పల్లి ఎల్లమ్మ తల్లి గుడి నిర్మాణానికి గట్టు రాయి పాకుల మాజీ ఎంపీటీసీ సభ్యులు యాతం బాలయ్య 50వేల విరాళాన్ని అందజేశారు. ఈ మేరకు 50 వేల రూపాయల చెక్కును దేవాలయ కమిటీకి అందజేసి రసీదును పొందినట్లు చెప్పారు. తన కుమారుడి జన్మదినం రోజున ఎల్లమ్మ తల్లి గుడి నిర్మాణానికి ఈ విరాళాన్ని అందజేయడం తన పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నట్లు చెప్పారు. భవిష్యత్తులో మరిన్ని దేవాలయాలకు తమ వంతు సహాయ సహకారాలను అందజేయనున్నట్లు ఆయన ఈ సందర్భంగా తెలిపారు.

### ఎల్లికంటి శంకర్ కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం



తెలకపల్లి మేజర్ న్యూస్ : తెలకపల్లి మండల కేంద్రంలోనిజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో 1993-94 బ్యాచ్ సంవత్సరంలో పదవ తరగతి చదువుకున్న పోలేపల్లి గ్రామానికి చెందిన ఎల్లికంటి శంకర్ పది రోజుల కింద గుండె నొప్పితో అకాల మరణం చెందినందున 1993-94 బ్యాచ్ పూర్వపు విద్యార్థులు వారి కుటుంబానికి 36000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేసినారు. కార్యక్రమంలో నిరంజన్ రామకృష్ణ పరుష రాములు దేవయ్య రవీందర్ వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

### ఆగస్టు 15న పేరూరు ప్రభుత్వ పాఠశాల 75 వసంతాల వజ్రోత్సవ వేడుకలు ప్రారంభం




**మహబూబ్నగర్ మేజర్ న్యూస్:** పేరూరు జడ్.పి.హెచ్.ఎస్ ప్రభుత్వ పాఠశాల ప్రారంభమై 75 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా పాఠశాల వజ్రోత్సవ వేడుకలు నిర్వహించాలని పూర్వ విద్యార్థులు పూనుకున్నారు. దీనికి సంబంధించి కార్యచరణ ప్రారంభించారు. జనవరిలో సుమారు 2 వేల మంది పూర్వ విద్యార్థుల సమక్షంలో పాఠశాల వజ్రోత్సవ వేడుకలు జరగనున్నాయి. ఇందుకు గాను ఆర్గనైజింగ్ కమిటీ రెండవ సమావేశం 60 మందితో ఆదివారం పేరూరు ప్రభుత్వ పాఠశాలలో జరిగింది.ఈ సమావేశంలో పలువురు ముఖ్య వక్తలు మాట్లాడుతూ...పాఠశాల వజ్రోత్సవ వేడుకలను ఆగస్టు 15వ తేదీ న ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఆగస్టు 15 నుండి జనవరి వరకు వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తూ జనవరి నెలలో సుమారు 2 వేల మంది పూర్వ విద్యార్థులతో పెద్ద ఎత్తున కార్యక్రమాన్ని నిర్వహించడంతోపాటు జిల్లాకు చెందిన పలువురు ప్రముఖ రాజకీయ, విద్యావేత్తలను ఆహ్వానిస్తున్నట్లు చెప్పారు. ముఖ్యంగా ఈ వేడుకకు ముఖ్య అతిథులుగా రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి శ్రీహరి, స్థానిక ఎమ్మెల్యే జిఎంఆర్, తెలంగాణ విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరు మురళి, జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి, తెలంగాణ జేఏసీ చైర్మన్ ప్రొఫెసర్ ఎమ్మెల్సీ కోదండరాం లను ఆహ్వానిస్తున్నట్లు వివరించారు.ఈ వజ్రోత్సవ వేడుకలతో పాఠశాల అభివృద్ధితోపాటు, విద్యార్థుల భవిష్యత్తు కార్యచరణ రూపొందించి మన బడి ని మనం కాపాడుకుందాం అనే నినాదంతో ముందుకు సాగుదాం అని వారి పేర్కొన్నారు.ఈ కార్యక్రమానికి సంబంధించి పూర్వ విద్యార్థులందరూ పూర్తి సహాయ సహకారాలు అందించి ఉమ్మడి జిల్లాలోనే ఎక్కడ లేని విధంగా అందరికీ ఆదర్శవంతంగా ఈ వజ్రోత్సవ వేడుకలు ఘనంగా జరిపి విజయవంతం చేయాలని వారు కోరారు.

# సాంకేతికత వైపు రైతులు అడుగులు



**లింగాల,మేజర్ న్యూస్ :** మారుతున్న కాలానికి అనుగుణంగా ఆధునిక వ్యవసాయ పద్ధతులు, ప్రభుత్వ పథకాలు, సాగులో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రైతులకు సమగ్ర సమాచారం అందించేందుకు ప్రభుత్వం వినూత్న కార్యక్రమాన్ని చేపట్టింది. ఇందులో భాగంగా మండలంలోని లింగాల రైతువేదికలో దృశ్య శ్రవణ మాధ్యమాలను (ఆడియో-విజువల్ మీడియా) ఏర్పాటు చేసింది. దీని ద్వారా రైతులు నేరుగా నిపుణులు, శాస్త్రవేత్తల సలహాలను పొందే అవకాశం లభించింది. దాదాపు మూడు లక్షల రూపాయలకు పైగా వెచ్చించి ఏర్పాటు చేసిన ఈ వ్యవస్థలో బీఎస్ఎన్ఎల్, టీఎస్ స్వాన్ వంటి ప్రభుత్వ నెట్వర్కులను వినియోగిస్తున్నారు. గత ప్రభుత్వం రైతుల సౌలభ్యం కోసం ప్రతి ఐదు క్లస్టర్ కు ఒకటి చొప్పున ఐదు రైతువేదికలను నిర్మించింది. ఇప్పుడు ఈ రైతువేదికల్లో ఏర్పాటు చేసిన టీవీల ద్వారా నేరుగా రైతులకు సూచనలు, సలహాలు అందించేందుకు ప్రసార కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

**రైతు నేస్తంతో సమగ్ర సమాచారం..** ఈ వినూత్న కార్యక్రమానికి రైతు నేస్తం అని పేరు పెట్టారు. దీని ద్వారా వ్యవసాయం, ఉద్యానవనం, పట్టుపరిశ్రమ, పాడి పరిశ్రమ, మత్స్య పరిశ్రమ, నీటి పారుదల, పంటల సాగులో తెగులు నివారణ చర్యలు వంటి అనేక అంశాలపై నిపుణులు, శాస్త్రవేత్తలు, అధికారుల సలహాలు నేరుగా ప్రసారం చేయబడుతున్నాయి. ప్రతి మంగళవారం నిర్వహించే 'రైతు నేస్తం' కార్యక్రమం ద్వారా రైతులు రైతువేదికల్లో ఏర్పాటు చేసిన టీవీల ద్వారా ప్రత్యక్ష ప్రసారాలను వీక్షించవచ్చు. అంతేకాకుండా, ఈ ప్రసారాల్లో రైతులకు వారు ఎదుర్కొంటున్న సందేహాలను, అనుమానాలను నివృత్తి చేసుకునే అవకాశం కూడా కల్పించారు. రైతులు శాస్త్రవేత్తలతో ముఖాముఖిలో పాల్గొని తమ ప్రశ్నలకు సమాధానాలు పొందవచ్చు. ప్రతి వారం ఒక నిర్దిష్ట అంశంపై ఈ కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి. ఈ చొరవ రైతులకు ఆధునిక వ్యవసాయ పద్ధతులు, నూతన ఆవిష్కరణలు, ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించడంలో కీలక పాత్ర పోషిస్తుంది. వ్యవసాయంలో వస్తున్న సరికొత్త విధానాలు రైతులు తెలుసుకోవడానికి , రైతుల ఆదాయాన్ని పెంచడానికి, వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచడానికి రైతు నేస్తం ఉపయోపడుతుందని అధికారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.



వ్యవసాయ రంగంలో వస్తున్న మార్పులు తెలుసుకోవడానికి రైతునేస్తం దోహదం

శాస్త్ర సాంకేతిక రంగాల్లో వస్తున్న విప్లవాత్మక మార్పుల వల్ల వ్యవసాయరంగంలో చోటుచేసుకుంటున్న సరికొత్త మార్పులను రైతులు తెలుసుకోవడానికి ప్రతి వారం రైతు వేదికల్లో నిర్వహించే రైతు నేస్తం దోహదపడుతుంది. వీడియో కాన్ఫరెన్స్ నిర్వహణ కోసం ప్రభుత్వం మండలానికి దృశ్య శ్రవణ మాధ్యమాలను సరఫరా చేసింది. రైతులకు తమ అనుమానాలను పరిష్కరించుకునేందుకు నేరుగా అధికారులు, శాస్త్రవేత్తలతో మాట్లాడే అవకాశం కల్పించారు. ఎలాంటి సూచనలు కావాలన్నా, ఇబ్బందులు ఉన్నా ఆయా సమస్యలకు పరిష్కార మార్గం లభిస్తుంది.రైతులు సద్వినియోగపర్చుకోవాలి.

–అనిల్ కుమార్, వ్యవసాయ అధికారి, లింగాల

రైతుల బతుకుల్లో ఆశలు చిగురుస్తున్నాయి.

రైతులు నవీన పద్దతుల ద్వారా పంటలను సాగు చేసుకోవడానికి వీలుగా ప్రసారమయ్యే రైతు నేస్తం కార్యక్రమం వల్ల మా బతుకుల్లో ఆశలు చిగురిస్తున్నాయి. ఆధునిక వ్యవసాయ పద్ధతులను, ఆధునిక పరికరాల గురించి తెలుసుకొని వాటిని ఉపయోగించి వ్యవసాయం చేయడం ఎంతో శ్రేష్టకరమని,అధిక దిగుబడులు సాధించవచ్చు తెలుస్తున్నది. గోపాల్ రైతు, లింగాల.



రైతులకు వరప్రదాయని రైతునేస్తం

రైతుల బాగు కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన రైతునేస్తం రైతులకు వరప్రదాయిని వంటిది. రైతులకు వచ్చే సందేహాలు,భయందోళనలను నివృత్తి చేస్తూ వ్యవసాయం చేసుకోవడానికి మాకు భరోసా కల్పిస్తున్నది.

కురువ శ్రీశైలం, రైతు లింగాల.



## ముదిరాజ్ సంఘం రాష్ట్ర మహిళా అధ్యక్షురాలుగా దోరేపల్లి లక్ష్మీ రవీందర్ నియామకం...



**బాలానగర్, మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన ముదిరాజ్ కులస్తులు రాజకీయ రంగంలో రాణించాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలంగాణ ముదిరాజ్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జగన్మోహన్ అభిప్రాయపడ్డారు. శనివారం ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ సంఘం నూతన మహిళ అధ్యక్షురాలుగా దోరేపల్లి లక్ష్మీ రవీందర్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. మహబూబ్ నగర్ జిల్లా, జడ్చర్ల మాజి మునిసిపల్ చైర్మెన్ దోరేపల్లి లక్ష్మీ రవీందర్ ముదిరాజ్ని సంఘ రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షుడు జగన్మోహన్ ముదిరాజ్ ఆధ్వర్యంలో రాష్ట్ర ముదిరాజ్ నాయకులు, రాష్ట్ర ముదిరాజ్ మహిళ నాయకురాళ్ల సమక్షంలో ఈ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని వెల్లడించారు. రాష్ట్ర అధ్యక్షుడు జగన్మోహన్ ముదిరాజ్ దోరేపల్లి లక్ష్మీ ముదిరాజ్ని రాష్ట్ర మహిళ అధ్యక్షురాలుగా అంగీకరిస్తూ నియామకం పత్రాన్ని అందజేశారు. ఈ కారక్రమంలో తెలంగాణ ముదిరాజ్ సంఘం రాష్ట్ర సంయుర్త కార్యదర్శి సంజనోళ్ల నర్సిములు ముదిరాజ్, తెలంగాణ మత్స్యకారుల సంఘం మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షుడు గోనేల శ్రీనివాస్, తెలంగాణ ముదిరాజ్ సంఘం వికారాబాద్ జిల్లా మహిళ అధ్యక్షురాలు స్వరూప ముదిరాజ్, తెలంగాణ ముదిరాజ్ సంఘం రాష్ట్ర నాయకులు యాదగిరి ముదిరాజ్, సునీల్ ముదిరాజ్, గణేష్ ముదిరాజ్, రవి ముదిరాజ్, జడ్చర్లకు చెందిన శ్రీశైలం ముదిరాజ్, భరత్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## కష్టపడి కలిసిమెలిసిగా కృషి చేస్తే స్థానిక ఎన్నికల్లో విజయం మనదే.



**అచ్చంపేట మేజర్ న్యూస్:** రానున్న స్థానిక ఎన్నికల్లో కలసికట్టుగా పనిచేస్తే స్థానిక ఎన్నికల్లో బిజెపి విజయం అని, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు రమేష్ రావు అన్నారు. అచ్చంపేట పట్టణంలోని మాజీ పార్లమెంట్ సభ్యులు పోతుగంటి రాములు నివాసంలో ఆదివారం మండల అధ్యక్షురాలు కాట్రాజ్ జ్యోతి అధ్యక్షతన నిర్వహించిన స్థానిక సంస్థల ఎన్నికల కార్యశాల సమావేశానికి ముఖ్య అతిథిగా మండల మండల స్థానిక ఎన్నికల ప్రభారి బిజెపి జిల్లా ఉప అధ్యక్షులు రమేష్ రావు పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే ఎంపిటిసి, జడ్పిటిసి, స్థానిక ఎన్నికలు మన పార్టీకి అత్యంత కీలకం అని మన ప్రాంత ప్రజల ఆశలు ఆశయాలు మన బీజేపీ పార్టీ పైనే ఉన్నాయని మనం ఈ ఎన్నికల్లో కీలక పాత్ర పోషించబోతున్నామని ప్రతి ఇంటికి వెళ్లి మన పార్టీ చేసిన అభివృద్ధి పనులను మనం రాబోయే రోజుల్లో చేసే అభివృద్ధి కార్యక్రమాలను మనం చెప్పి మన అభ్యర్థులను పెద్ద ఎత్తున గెలిపించుకోవాలని, ప్రజలకు మనము ఎప్పుడూ అందుబాటులో ఉంటే ప్రజలంతా మన వైపు చూస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర మహిళా మోర్చ కార్యవర్గ సభ్యురాలు కమల, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు ముక్తాల రేణయ్య, మాజీ మండల అధ్యక్షులు వరికుప్పల ఆంజనేయులు, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ అఖిల్ రెడ్డి, జిల్లా గిరిజన మోర్చా నాయకులు పత్య నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యారంగ సమస్యలను పరిష్కరించాలి.



**గద్వాల టౌన్ మేజర్ న్యూస్:** జిల్లాలోని స్థానికంగా ఉన్న విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావుకు అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) నాయకులు వినతి పత్రం అందజేసి సమస్యలను పరిష్కరించాలని కోరారు. గతంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు గతంలో ఏబీవీపీలో పని చేసిన ఆయన మధుర స్మృతులను గుర్తు చేసుకొని గద్వాల జిల్లా ఏబీవీపీ కార్యకర్తలకు మార్గదర్శనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....గద్వాల జిల్లాలోని స్థానిక పాలిటెక్నిక్ కళాశాల ప్రారంభమై నేటికి 15 సంవత్సరాలు గడిచినా ఇప్పటి వరకు కళాశాల హాస్టల్ లేకపోవడం కారణంగా తెలంగాణ రాష్ట్రంలోని పలు జిల్లాల విద్యార్థులు రవాణా సౌకర్యం లేక అడ్మిషన్స్ వదిలేసుకొని వెళ్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు సాంబాగ్ ప్రముఖ బీజాపూర్ కరేంద్ర నాథ్, జిల్లా ప్రముఖ ఆంజనేయులు,,జిల్లా కార్యాలయ కార్యదర్శి నరేష్, నగర అధ్యక్షుడు కావలి ఆంజనేయులు,నగర ఉపాధ్యక్షుడు నరేష్, పటేల్,నగర మీడియా ఇన్చార్జ్ సురేష్ నాయుడు,సాయి హర్ష, రఘువంశి,తేజ,నజీర్,వీరేష్,వీరేంద్ర, మరియు శ్రావణి,శివాని, శిరీష,నేహా, రితిక, పల్లవి, తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
సోమవారం
28 జులై 2025

## చిరుత సంచారం.. భయంతో వణికిపోతున్న జిల్లా వాసులు!





**మహబూబ్ నగర్, అర్బన్ మేజర్ న్యూస్:** మహబూబ్ నగర్ జిల్లా రైతులు ఒంటరిగా పొలాలకు వెళ్లాలంటే వణికిపోతున్నారు. పశు వులను బటయకు తీసుకెళ్లి మేపాలంటే భయపడి వాటిని ఇంటి వద్దనే కట్టేస్తున్నారు. ఎప్పుడు ఏం జరుగుతుందోనని బిక్కుబిక్కుమంటూ గడుపుతున్నారు. వీళ్లు ఇంతలా భయపడుతుంది చిరుత పులల సంచారంతో.. గత కొన్ని రోజులుగా మహబూబ్ నగర్ జిల్లాలో చిరుత పులుల సంచారం హడలెత్తిస్తోంది. ఇప్పటికే జిల్లా కేంద్రానికి సమీపంలో గుట్టలో చిరుత పులి సంచారం భయాందోళనకు గురిచేస్తుండగా తాజాగా కోయిలకొండ మండలం కొత్లాబాద్ శివారులో గొర్రెల మంద, మనుషులపై దాడి చేయడం తీవ్ర కలకలం రేపుతోంది. తాజాగా జరిగిన చిరుతపులి దాడిలో ఒక గొర్రెల కాపరితో పాటు మరో ఇద్దరు రైతులకు గాయాలు అయ్యాయి. అంతేకాకుండా ఈ క్రూరమృగం దాడిలో నాలుగు గొర్రెలు మృతి చెందాయి. గమనించిన స్థానికులు కేకలు వేయడంతో చిరుతపులి అక్కడి నుంచి పారిపోయింది. వెంటనే అక్కడికి చేరుకున్న స్థానికులు గాయపడిన రైతులను స్థానిక హాస్పిటల్‌కు తరలిచారు. ఆ తర్వాత అటవీశాఖ అధికారులకు సమాచారం ఇచ్చారు. మరోవైపు చిరుత దాడి సమాచారం అందుకున్న ఫారెస్ట్ అధికారులు హుటాహుటిన ఘటన స్థలికి చేరుకున్నారు. చిరుత పాదముద్రల ఆధారంగా అది సంచరించిన ప్రాంతాలను గమనించి.. దాన్ని బంధించేందుకు బోన్‌లు ఏర్పాటు చేశారు. అయితే చిరుత సంచారంతో స్థానిక జనాలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వీలైనంత త్వరగా చిరుతను పట్టుకొని తమను రక్షణ కల్పించాలని అటవీశాఖ అధికారులను కోరుతున్నారు.

### చికిత్స పొందుతున్న బాధితులను పరామర్శించిన కలెక్టర్



**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** మహబూబ్ నగర్ జిల్లా కోయిల్ కొండ మండలం కొత్లా బాద్ గ్రామ శివారు లో శనివారం రాత్రి చిరుత పులి దాడిలో గాయపడి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ముగ్గురిని ఆదివారం జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి పరామర్శించి సంఘటన వివరాలు తెలుసుకున్నారు.గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని ఆసుపత్రి సూపరింటెండెంట్ ను కలెక్టర్ ఆదేశించారు. గొర్రెల కాపరి గొల్ల మైబన్న గ్రామానికి సమీపంలో శనివారం రాత్రి తన గొర్రెల మందను నిలిపి నిద్రించాడు. అర్ధ రాత్రి మందలో అలజడి కని పించడంతో గొర్రెల కాపరి పక్కనే ఉన్న రైతులు సత్యనారాయణ రెడ్డి, చెన్నారెడ్డి లను పిలిచాడు. అందరూ కలిసి బ్యాటరీ సహాయంతో మందలో పరిశీలించగా చిరుత పులి అప్పటికే నాలుగు గొర్రెలను చంపి వాటి రక్తాన్ని తాగి నిద్రిస్తుంది. ఈ ముగ్గురి మాటలకు చిరుత లేచి వారిపై దాడికి పాల్పడింది. ముగ్గురి కేకలతో గొర్ల అలజడికి చిరుత వెనక్కి తగ్గి గుట్టలోకి వెళ్లిపోయింది. గాయపడ్డ వారిని కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తరలించారు. ఇప్పటికే చిరుత సంచరించే ప్రదేశంలో అటవీ అధికారులు బోను ను ఏర్పాటు చేసి కెమెరాలు ఏర్పాటు చేసి పర్యవేక్షిస్తున్నారు.

### పెద్దమ్మ అవ్వ గుడి వాకిలి(కడప) నిర్మాణానికి ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్న గద్వాల నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బి బాసు హనుమంతు నాయుడు



**గద్వాల ప్రతినిధి మేజర్ న్యూస్ :** గట్టు మండల పరిధిలోని బల్గెర గ్రామంలో పెద్దమ్మ అవ్వ గుడి నిర్మాణంలో భాగంగా ప్రధాన ద్వారం (వాకిలి) నిర్మాణానికి ప్రత్యేక పూజ కార్యక్రమంలో గ్రామస్తులతో కలిసి బాసు హనుమంతు నాయుడు పాల్గొని, కొబ్బరికాయ కొట్టి,పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి బీచుపల్లి, కృష్ణా రెడ్డి, బాసు గోపాల్, పి.హనుమంత, శ్రీ రాములు,రజిని బాబు, రాజు, దేవరింటి పూజారి హనుమంత, అయ్యన, మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# అహోబిల మఠంలో ప్రత్యేక పూజలు

**- బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు కాంగ్రెస్ పార్టీపై ఫైర్**





**గద్వాల ప్రతినిధి మేజర్ న్యూస్ :** జిల్లా లోని అహోబిల మఠంలో సాదర స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేసిన ఆలయ అర్చకులు నరసింహ స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసిన ఎన్. రాంచందర్ రావు , జిల్లా ఇంచార్జ్ డికె. స్నిగ్ధా రెడ్డి. గద్వాలలో స్వామివారిని దర్శించుకోవడం సంతోషంగా ఉంది. నరసింహస్వామి ఆశీస్సులు నడిగడ్డ ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలి - రాంచందర్ రావు అన్నారు. జిల్లా కేంద్రం లో ఎస్వి ఇవేంట్ ఫంక్షన్ హాల్ నందు మీడియా సమావేశంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రాంచందర్ రావు కాంగ్రెస్ పార్టీ పై ఫైర్ అయ్యారు. తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్షుడైన తర్వాత గద్వాల ప్రాంతానికి మొదటిసారి రావడం జరిగిందన్నారు.రాష్ట్రంలో పంచాయతీ రాజ్ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ బిజెపిపై లేనిపోని ఆరోపణలు చేస్తుందన్నారు.రెండో వారం వరకు రాష్ట్రవ్యాప్తంగా పర్యటన కొనసాగుతుందన్నారు. ఈ ప్రాంతంలో కాటన్ సీడ్ హాబ్ గా ఉందని పత్తి రైతులను విస్మరిస్తూ మద్దత్తు ధరలో రైతులకు ప్రభుత్వం మొండిచేయి చూపుతుందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఎరువులు కొరత సృష్టిస్తూ బిజెపిపై నిందలు మోపుతు కాలం వెళ్ళతీస్తుందన్నారు.అన్ని రాష్ట్రల్లో యూరియా నిల్వలు ఉండగా తెలంగాణ రాష్టంలో యూరియా కొరత పేరున రాజకీయం చేస్తున్నారన్నారు. 12 లక్షల మెట్రిక్ టన్నులు యూరియా తెలంగాణ రాష్ట్రనీకి కేంద్రం ఇస్తే కృతిమ కొరత సృష్టిస్తున్నారు. 12 లక్షలు మెట్రిక్ టన్నుల యూరియా ఇస్తే వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు రైతులకు ఎందుకు ఇవ్వలేకపోతున్నరన్నారు.రాబోయే పంచాయతీ రాజ్ ఎన్నికలు దృష్టిలో పెట్టుకొని కాంగ్రెస్ పార్టీ ఇలాంటి జిమ్మిక్కులు చేస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీనీ నమ్మి ఓట్లు వేస్తె మీరు అదొగతీ పాలవుతారనీ రాష్ట్ర ప్రజానీకానికి హెచ్చరించిన బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావు, బిజెపి పార్టీ ఎవ్వరితో పొత్తు ఉండదని ఒంటరిగానే పోటీలో ఉంటుందన్నారు.ఈ కార్యక్రమం లో మహబూబ్ నగర్ పార్లమెంట్ సభ్యురాలు డి కె అరుణ, జిల్లా అధ్యక్షులు టపల రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

---

## గ్రామ పాలనాధికారి, లైసెన్స్డ్ సర్వేయర్ పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్



**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** గ్రామ పాలన అధికారులు (జీపీఓ), లైసెన్స్ సర్వేయర్ల నియామకం కోసం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాలను ఆదివారం కలెక్టర్ విజయేందిర బోయి తనిఖీ చేశారు. పరీక్షల నిర్వహణ తీరును పరిశీలించారు. అభ్యర్థుల హాజరు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా, పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. ఉదయం 10.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంట వరకు కొనసాగిన గ్రామ పాలన అధికారి పరీక్షకు 100 మంది అభ్యర్థులకు గాను, 88 మంది హాజరయ్యారని, 12మంది గైర్హాజరు అయినట్లు కలెక్టర్ తెలిపారు. లైసెన్స్ సర్వేయర్ల పరీక్షకు సంబంధించి ఉదయం 10.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంట వరకు జరిగిన థియరీ పరీక్షకు 111 మంది అభ్యర్థులకు గాను 97 మంది హాజరయ్యారని, 14 మంది గైర్హాజరు అయినట్లు తెలిపారు . లైసెన్సెడ్ సర్వేయర్ అభ్యర్థులకు మధ్యాహ్నం 2.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు జరిగే ప్లాటింగ్ పరీక్షను కూడా కట్టుదిట్టంగా నిర్వహించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. పోలీసు బందోబస్తు తో పాటు ఎలాంటి కాపీ జరుగకుండా పరీక్ష ను సజావుగా నిర్వహించాలని అధికారులకు సూచించారు..జిల్లా కలెక్టర్ తో పాటు డిపార్ట్మెంటల్ అధికారి,సర్వే ల్యాండ్ రికార్డ్స్ ఏ.డి.కిషన్ రావు,అర్.డి. ఓ నవీన్,అర్బన్ తహశీల్దార్ ఘన్సి రాం తదితరులు పాల్గొన్నారు.

## యువత స్వయం ఉపాధితో ఆర్థికంగా ఎదగాలి..



**వెల్దండ మేజర్ న్యూస్ :** యువత స్వయం ఉపాధి రంగాల ద్వారా ఆర్థిక అభివృద్ధి సాధించాలని ఎమ్మెల్యే కసిరెడ్డి నారా యణరెడ్డి అన్నారు.ఆదివారం మండల పరిధిలో ని బొల్లంపల్లి చౌరస్తా ప్రక్కన నూతనంగా నిర్మి స్తున్న శ్రీరామ. ఫంక్షన్ హాల్ కు ఎమ్మెల్యే కసిరెడ్డి నారా యణరెడ్డి. ముఖ్య అతిథిగా హాజరై భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు.యువత సోయం ఉపాధి ద్వారా ఆర్థికంగా పైకి ఎదగాలని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువతకు అండగా ఉం టుందని అన్నారు.ఫంక్షనల్ నిర్వాహకులను ఎమ్మెల్యే అభినందించి శాలువాలతో సన్మానిం చారు.ఈ కార్య క్రమంలో కల్వకుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ వావిళ్ళ ఉమా సంజీవ్ కుమార్. మాజీ సర్పంచ్ ఎన్నం భూపతి రెడ్డి .ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణ. మాజీ ఎంపీపీ జయప్రకాష్. నిర్వాహకులు. కృష్ణ. శ్రీను. రాజ్ మహమ్మద్. రమేష్. కాంగ్రెస్ నాయకులు పర్వత్ రెడ్డి మాజీ ఎంపీటీసీ వెంకట్ రెడ్డి మట్ట వెంకటయ్య గౌడ్ .మాజీ సర్పంచ్ అపర్ణ తిరు మల్ రావు .మాజీ ఎంపిటిసి హనుమంత్ నాయ క్ .నాయ కులు. పుల్లయ్య. శేఖర్ కృష్ణారెడ్డి. శంకర్ నాయక్ ఎండి రషీద్. హరికిషన్ నాయక్. కార్డు రామ్. అరుణ్ నాయక్. ఆంజనేయులు. లక్ష్మణ్. తిరుపతి రెడ్డి. అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## టియుడబ్ల్యూజె మండల కమిటీ అధ్యక్షులుగా పగడాల ఆంజనేయులు



**చారకొండ :మేజర్ న్యూస్ :** నాగర్ కర్నూల్ జిల్లా టీయూడబ్ల్యూజే (ఐజేయు) అధ్యక్షులువిజయ్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో ఆదివారం చారకొండ మండల కేంద్రంలో టియుడబ్ల్యూజే (ఐజేయు) మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. టీయుడబ్ల్యూజే (ఐజేయు)మండల కమిటీ అధ్యక్షులుగా పగడాల ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శిగా ఎర్ర రామకృష్ణ, కోశాధికారి గా నల్ల కిరణ్, ఉపాధ్యక్షునిగా పల్లె వెంకటయ్య కార్యవర్గ సభ్యులుగా , చరణ్ రామస్వామి మరో ఇద్దరిని ఎన్నుకున్నారు ముఖ్య అతిథులుగా జిల్లా ప్రధాన కార్యదర్శి సురేష్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షుడు చేగురి శ్రీనివాస్, సీనియర్ జర్నలిస్టులు మోహన్, పాశం యాదగిరి, జిల్లా ఈసీ నెంబర్ అక్కి శ్రీనివాస్ గౌడ్ సీనియర్ జర్నలిస్టులు వెంకటయ్య గౌడ్, సామల శ్రీను పాల్గొన్నారు. అనంతరం నూతన కార్యవర్గ సభ్యులను, నాగర్ కర్నూల్ జిల్లా టీయుడబ్ల్యూజే (ఐజేయు) ముఖ్య అతిథులను శాలువాలతో ఘనంగా సన్మానించారు.

## ఐజ పట్టణంలో డాక్టర్ అబ్దుల్ కలాం గారి 10వ వర్ధంతికి ఘన నివాళులు



**ఐజ మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా ఐజ మున్సిపాలిటీ కేంద్రంలో బాలుర ఉన్నత పాఠశాలలో ఆయన విగ్రహానికి ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మరియు 1998- 99 బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆయన వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ భారతీయ అంతరిక్ష శాస్త్ర వేత్త రాజకీయవేత్త మాజీ రాష్ట్రపతి పద్మభూషణ్ పద్మవిభూషణ్ భారతరత్న ఏపీజే అబ్దుల్ కలాం భౌతిక ఏరోస్పేస్ ఇంజనీరింగ్ నాలుగు దశాబ్దాల పాటు శాస్త్రవేత్తగా సైన్స్ అడ్మినిస్ట్రేటర్గా రక్షణ పరిశోధన అభివృద్ధి సంస్థ ఇస్రో అంతరిక్ష కార్యక్రమం సైన్స్ అభివృద్ధి ప్రయత్నాలు బాలిస్టిక్ మిసైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా గా ప్రసిద్ధి చెందాడు. నిరంతర శోధకుడు విశ్వమానవుడు మహా దేశభక్తుడు ముగ్గురమ్మల నమ్మిన శాస్త్ర వేత్త తత్వవేత్త నిప్పులు చిమ్ముతూ నింగికేగే క్షిపణి అతడు ప్రేమ నింపుతూ గుండెను తాకి మనిషి అతడుఒక తరం యువ జనాన్ని నడిపించిన సారధి స్ఫూర్తికుడు విశ్వమానవుడు నిరంతర బోధకుడు శోధకుడు మన త్యాగాలే రేపటి పిల్లల భవిష్యత్తు అని నమ్మిన శాస్త్రవేత్త అబ్దుల్ కలాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ఆంజనేయులు, తూముకుంట కిష్టన్న, భీమ్ ఆర్మీ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు మాచర్ల ప్రకాష్, భీమ్ ఆర్మీ నాయకులు బలిగెర మోజెస్,1998- 99 పూర్వ విద్యార్థులు మొదలగు వారు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులన్నీ త్వరలో విడుదల
### - పి ఆర్ టి యు టీఎస్ జిల్లా అధ్యక్షుడు మదన్మోహన్ యాదవ్



**పాలమూరు మేజర్ న్యూస్ :** ఉపాధ్యాయులకు రావాల్సిన పెండింగ్ బిల్లులన్నీ త్వరలో విడుదల కానున్నాయని పిఆర్టీయు టీఎస్ జిల్లా అధ్యక్షుడు మదన్మోహన్ యాదవ్ అన్నారు. ఆసంఘం భూత్పూరు మండల శాఖ చేపట్టిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పదోన్నతులతో కూడిన బదిలీలు జరుగనున్నాయని వెల్లడించారు. ప్రతినెల రూ.700 కోట్ల నిధులు ఉద్యోగుల బకాయిల కోసం విడుదల చేస్తామన్న ప్రభుత్వం కేవలం రూ.170కోట్లు మాత్రమే విడుదల చేసి మాటతప్పిందని ఆరోపించారు. ప్రభుత్వం మాట నిలబెట్టుకోకపోతే ఉద్యమించక తప్పదన్నారు. అనంతరం జడ్పీహెచ్ఎస్ భూత్పూర్ ఉపాధ్యాయ బృందం జిల్లా అధ్యక్షుడు మోహన్ యాదవ్,ప్రధాన కార్యదర్శి సుధాకర్ రెడ్డి, గౌరవ అధ్యక్షులు బుచ్చారెడ్డిని శాలువా లతో ఘనంగా సన్మానించారు.సంఘ సభ్యత నమోదు లో భాగంగా యూపీఎస్ అమీస్తాపూర్, జెడ్పిహెచ్ఎస్ భూత్పూర్, జడ్పీహెచ్ఎస్ ఎల్కిచెర్ల జడ్.పి.హెచ్.ఎస్ కొత్తమొల్గర, పాత మొల్గర కొత్త కప్పెట పి ఎస్ చౌలతాండ, పి ఎస్ గోప్లాపూర్ తదితర పాఠశాలలను సందర్శించి భారీగా సభ్యత్వ నమోదు చేయించారు. కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు బుచ్చారెడ్డి మండల శాఖ అధ్యక్ష కార్యదర్శులు బాలరాజు, కృష్ణ, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు సురేష్ రెడ్డి ,కొప్పోలు యాదయ్య, సాయిరాం గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు నరేందర్, మండల ఉపాధ్యక్షులు ఆంజనేయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వాసవి క్లినిక్ రాఘవేంద్ర మెడికల్ హాల్ను ప్రారంభించిన ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి



**కొత్తకోట రూరల్ మేజర్ న్యూస్:** కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలో గుంత కళ్యాణ్ శ్రీ. వాసవి క్లినిక్ %౬% శ్రీ రాఘవేంద్ర మెడికల్ హాల్ ప్రారంభోత్సవం లో పాల్గొన్నారు. ముందుగా గోపి స్వామి చే పూజా కార్యక్రమం చేసియాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గుంత మల్లేష్, గుంత రమణ, విశ్వనాథం శంకర్, గుంతమన్దీప్ కాంగ్రెస్ నాయకులు దేశ్ పెంటన్న యాదవ్, కదిరే సాయిలు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి



**మదనాపురం మేజర్ న్యూస్:** మదనాపురం మండల కేంద్రంలో వడ్డే సత్యమ్మ, వడ్డే రేణుకల ఇందిరమ్మ ఇండ్లకు భూమిపూజ చేసిన దేవరకద్ర ఎమ్మెల్యే గౌరవ మధుసూదన్ రెడ్డి. అర్హులైన ప్రతి ఒక్కపేదవాడికి ఇందిరమ్మ ఇల్లు అందుతుంది. ఎన్నికల హామీలో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న సంక్షేమ పథకాల్లో పేదవాడి ఇంటికల సహకారం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు ఎల్లవేళలా సహకారం అందించాలని ఇది ప్రజా ప్రభుత్వం అని ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి అన్నారు. ఈకార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## దివిటిపల్లి డబల్ బెడ్ రూమ్ కాలనీ సమస్యలపై నేడు ధర్నా
### - సిపిఎం పట్టణ కార్యదర్శి చంద్రకాంత్

**పాలమూరు మేజర్ న్యూస్:** డివిటీ పల్లి డబుల్ బెడ్ రూమ్ కాలనీలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ నేడు కలెక్టరేట్ ముందు ధర్నా చేపట్ట నున్నట్టు సిపిఎం పట్టణ కార్యదర్శి బి. చంద్రకాంత్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. దివిటీ పల్లి డబల్ బెడ్ఃరూం కాలనీ నుండి కాలినడక తో కలెక్టర్ కార్యాలయం వరకు రానున్నారని తెలిపారు.

# వైద్య సేవకు మించిన సేవ లేదు ఎమ్మెల్యే మేఘారెడ్డి



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** సమాజంలో వైద్య సేవలు ఎంతో గొప్పవని ఆపత్కాలంలో వైద్య సేవలు అందించే వైద్యులు భగవంతునితో సమానమని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు.వనపర్తి పట్టణంలో పాతబస్టాండ్ ఎదురుగా వైద్యుడు వివేక్ నూతనంగా ఏర్పాటు చేసిన గ్యాస్ట్రోలివర్, ఎండోస్కోపీ, వైద్యశాలను ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ వైద్యశాలలో నిరుపేదలకు మెరుగైన వైద్యం అందించాలని ఆయన సూచించారు. వైద్యాన్ని వ్యాపారంగా మార్చకూడదని బాధితులకు అందుబాటులో ఉంటూ సేవలందించాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చీర్లచందర్, పట్టణ పట్టణ ప్రముక వైద్యులు పగిడాల శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్లు, సమన్వయకర్త లక్కాకుల సతీష్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కురుమూర్తి రాయ ఎత్తిపోతల పథకం నుండి కాలువలకు నీటిని విడుదల చేసిన ఎమ్మెల్యే మధుసూధన్ రెడ్డి



**మదనాపురం మేజర్ న్యూస్:** మదనపురం మండలం కొత్తపల్లి గ్రామంలో నేడు కురుమూర్తి రాయ ఎత్తిపోతల పథకం నుండి స్థానిక నాయకులతో కలిసి మోటార్లు ఆన్ చేసి దుప్పల్లి, కొత్తపల్లి, అమ్మాపూర్, కురుమూర్తి గ్రామాలకు నీటిని విడుదల చేసిన దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూధన్ రెడ్డి అనంతరం ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పై ప్రజల ఆశీస్సులతో పాటు భగవంతుని ఆశీస్సులు ఉండటంతో సకాలంలో పుష్కలంగా వర్షాలు కురవడం వల్ల ఎక్కడికక్కడ వాగులు, వంకలు, కుంటలు పొంగిపొర్లుతున్నాయని అన్నారు, రైతులు తుకాలు పోసుకున్న సందర్భంగా సకాలంలో లిఫ్టు మోటార్లు ఆన్ చేసి, దిగువకు నీటిని విడుదల చేసామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కురుమూర్తి రాయ ఎత్తిపోతల పథకం చైర్మన్ రాజా వర్ధన్ రెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ పల్లెపాగా ప్రశాంత్, మండల అధ్యక్షుడు నాగన్న,వెంకట్ నారాయణ, కొత్తపల్లి శ్రీనివాస్ రెడ్డి,జగదీష్, వడ్డె రాములు, వడ్డె కృష్ణ, నాగన్న, లక్ష్మీనారాయణ, శేఖర్, నాగరాజు, మనీ వర్ధన్, మదనాపురం మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఐజ పట్టణంలో తాయిక్వాండో మార్షల్ ఆర్ట్స్ బెల్ట్ ఎగ్జామ్స్



**ఐజ మేజర్ న్యూస్ :** ఐజ మున్సిపాలిటీ పరిధిలోని ఆదివారం రోజు తాయిక్వోండో మార్షల్ ఆర్ట్స్ బెల్ట్ ఎగ్జామ్స్ నిర్వహించారు. ఈ ఎగ్జామ్స్కు ముఖ్యఅతిథిగా, గద్వాల కు చెందిన తాయిక్వాండో సీనియర్ మాస్టర్ కె.శ్రీహరి పర్యవేక్షణలో జరిగింది. ఐజ పట్టణంలోని శ్రీకృష్ణవేణి ఉన్నత పాఠశాలలో నారాయణ్ తాయిక్వాండో అకాడమీ శిక్షకుడు వెంకటేష్ ఆధ్వర్యంలో దాదాపు 100 మంది తాయిక్వాండో విద్యార్థులకు బెల్ట్ ఎగ్జామ్స్ నిర్వహించి ప్రమోషన్ పొందిన విద్యార్థులకు బెల్టులు మరియు సర్టిఫికెట్లు ప్రదానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథి గా విచ్చేసిన ఐజ పట్టణ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ శ్రీనివాస్ రావు, ఐజ పట్టణ సీనియర్ మాస్టర్స్ మధుకుమార్, రమేష్, మాట్లాడుతూ తాయిక్వాండో క్రీడ విద్యార్థుల మానసిక, శారీరక ధ్రుడత్వానికి ఎంతగానో ఉపయోగపడుతుందని, ఆత్మరక్షణ, క్రమశిక్షణ అలవడుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐజ పట్టణ సీనియర్ ఇన్ స్ట్రక్టర్స్ సుధీర్,రవి, నవదీప్,అనూష్,అంజి తదితరులు పాల్గొని ప్రతిభ చూపిన విద్యార్థులను అభినందించడం జరిగింది.

## నిరంతరం ప్రజల సమస్యలపై పోరాట పటిమకు డాక్టరేట్ తో సత్కారం....



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** గత పదిహేను ఏళ్లుగా ప్రజా సమస్యలపై నిరంతరంగా పోరాడుతూ, సామాజిక సేవలో విశేషంగా పేరు తెచ్చుకున్న బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ కు గౌరవ డాక్టరేట్ లభించింది. శనివారం రాత్రి గోవా రాష్ట్రంలో రాయల్ సక్సెస్ ఇంటర్నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ఆధ్వర్యంలో జరిగిన ఓ ప్రతిష్టాత్మక కార్యక్రమంలో హెచ్ ఎస్ సి యూనివర్సిటీ ప్రతినిధులు ఈ గౌరవ డాక్టరేట్ ప్రధానం చేశారు దేశవ్యాప్తంగా వివిధ రంగాల్లో విశిష్ట సేవలందించిన పలువురు ప్రముఖులకు ఈ గౌరవ డాక్టరేట్లను ప్రధానం చేయగా, తెలంగాణ రాష్ట్రం నుంచి రాచాల యుగంధర్ గౌడ్ సామాజిక సేవ విభాగంలో ఎంపికయ్యారు.గౌరవ డాక్టరేట్ అందుకున్న సందర్భంగా రాచాల మాట్లాడుతూ ప్రజా సమస్యలపై నేను చేస్తున్న కార్యక్రమాలను గమనించి, నా సేవలకు గుర్తింపుగా గౌరవ డాక్టరేట్ ఇవ్వటం గర్వంగా ఉందని, ఇది నాకు మరింత బాధ్యతను పెంచిందన్నారు. నాకు లభించిన గౌరవానికి దోహదపడిన వనపర్తి జిల్లా ప్రజానీకానికి రాచాల ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# అంధకారంలో రామ్ నగర్ కాలనీ



**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండల కేంద్రంలోని రామ్ నగర్ కాలనీలో వీధి దీపాలు లేక అంధకారంలో మగ్గుతున్నామని ఆ కాలనీవాసులు వాపోతున్నారు ఈ విషయంపై సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువచ్చిన స్పందించడం లేదని కాలనీవాసులు అంటున్నారు స్తంభాలకు వీధి దీపాలు లేక కొన్ని నెలలు కావస్తున్న ఎవరు పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు రాత్రి వేళలో వీధి దీపాలు లేక విష సర్పాలు సంచరిస్తున్నాయని దీంతో ఇబ్బందులకు గురవుతున్నామని అంటున్నారు ఈ విషయంపై గ్రామపంచాయతీకి వినతిపత్రం సమర్పించినట్లు తెలిపారు ఇప్పటికైనా ప్రజాప్రతితులు అధికారులు స్పందించి రాంనగర్ కాలనీకి వీధి దీపాలు ఏర్పాటు చేయాలని ముక్తహస్తాలతో కోరుతున్నారు.

## ఎస్.ఆర్. ఆర్.ఫిల్లింగ్ స్టేషన్ ఇండియనయిల్ ప్రారంభించిన ఎస్సై



**ఐజ మేజర్ న్యూస్:** ఎస్ ఆర్ ఆర్ ఇండియనయిల్ చాలా నాణ్యత తో,కూడుకున్న పెట్రోల్ అని ఐజ ఎస్ఐ శ్రీనివాసులు అన్నారు. అంతకంటే ముందు ఎస్ ఆర్ ఆర్, పెట్రోల్ పంపు ను, రుబ్బెనను కట్టు చేసి ప్రారంభించారు. పెట్రోల్ పంపు ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎస్సై శ్రీనివాసు లు, మరియు ఇండియనయిల్ సేల్స్ మేనేజర్ కిరణ్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గద్వాల్ జిల్లా ఐజ మున్సిపాలిటీ లో ఐజ నండి గద్వాల్ రోడ్డు నందు నూతన ఎస్. ఆర్. ఆర్.ఇండియాయిల్ పెట్రోల్ చాలా నాణ్యతతో కూడుకున్న మిత్రులందరికీ వాహనదారులు నాణ్యతమైన పెట్రోల్ వాడాలని తెలిపారు. ఈ ప్రారంభోత్సవానికి విచ్చేసిన అతిథులు వారి వాహనాలకు పెట్రోల్ వేసుకొని ఎస్ ఆర్ ఆర్ ఇండియనయిల్ పోసుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు ఊరి పెద్దలు కుటుంబ సభ్యులు బంధుమిత్రులు పాల్గొన్నారు.

## క్రీడలతోనే ఉజ్వల భవిష్యత్తు - బిఎస్ ఐ వెంకటేశ్వర్లు

**నారాయణపేట జిల్లాప్రతినిధి మేజర్ న్యూస్ :** క్రీడలతో ఉజ్వల భవిష్యత్తు లభిస్తుందని నారాయణపేట ఎస్సై వెంకటేశ్వర్లు అన్నా రు.జిల్లా మినీ స్టేడియం లో నిర్వహించిన సౌత్ జోన్ జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీల ను ఎస్ ఐ వెంకటేశ్వర్లు ప్రారం భించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల తో క్రీడాకారులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని క్రీడా కారులు నిత్యం సాధన చేయాలని జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని తెలి పారు. ఈ యొక్క పోటీలకు అండర్ 8, అండర్ 10,అండర్ 12 , అండర్ 14, అండర్ 16 అండర్ 18 అండర్ 20 మెన్ అండ్ ఉమెన్ క్రీడాకారులు జిల్లా నలుమూలల నుంచి దాదాపు 250 మంది పాల్గొన్నట్లు. జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రమణ తెలిపారు. ఈ పోటీలలో గెలుపొందిన క్రీడాకారులు వచ్చేనెల 3 మరియు 4 తేదీలలో హనుమకొండ స్టేడియంలో జరగబోయే సౌత్ జోన్ రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖేలో ఇండియా అథ్లెటిక్స్ కోచ్ హారిక దేవి, జగదీష్ కోచ్, బీరప్ప, విద్యాసాగర్, అక్తర్ పాషా, సౌమ్య, అజయ్ , మహేష్ , సత్యం తదితరులు పాల్గొన్నారు.

## కోట్ల' కు సినారె సాహిత్య పురస్కారం ప్రదానం



**పాలమూరు మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రానికి చెందిన, కాళోజీ అవార్డు గ్రహీత, సాహిత్య దిగ్గజం, సహజ కవి కోట్ల వెంకటేశ్వరరెడ్డి కి 'సినారె సాహిత్య పురస్కారం' ప్రదానం చేశారు. ఆదివారం భువనగిరి జిల్లా కేంద్రంలో యాదాద్రి భువనగిరి జిల్లా రచయితల సంఘం, జిల్లాలోని సాహిత్య సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో డాక్టర్ పోరెడ్డి రంగయ్య నిర్వాహణలో జరిగిన డాక్టర్ సి.నారాయణరెడ్డి 94 వ జయంతి సందర్భంగా జస్టిస్ కె.లక్ష్మణ్, నందిని సిధారెడ్డి చేతులు మీదుగా కోట్ల వెంకటేశ్వరరెడ్డి కి ఈ పురస్కారాన్ని అందజేశారు. ఈ సంధర్భంగా సీనియర్ సిటిజన్ ఫోరం అధ్యక్షుడు జగపతిరావు, ఉపాధ్యక్షుడు రాజసింహుడు, జిల్లా కళాకారుల అధ్యక్షుడు వి.మనోహర్ రెడ్డి, తెలంగాణ సాహితీ అధ్యక్షుడు డా.భీంపల్లి శ్రీకాంత్ 'కోట్ల' ను అభినందించారు.

## కుల సమాజ అభివృద్ధిలో భాగస్వాములు కావాలి



**పాలమూరు మేజర్ న్యూస్:** సమాజంలో ప్రత్యేక గుర్తింపు పొందిన వీరశైవ లింగాయత్ లింగ బలిజ సమాజ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని వీరశైవ లింగాయత్ లింగ బలిజ నాయకుడు, జెపీఎన్సీఈ కళాశాల చైర్మెన్ కెఎస్ రవికుమార్ అన్నారు. ఆదివారం స్థానిక బోయపల్లి రోడ్డులోని తువ్వగుట్ట పైనున్న బసవ భవన్ లో వీరశైవ లింగాయత్ లింగ బలిజ సంఘం సర్వసభ్య సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. బలిజ కులస్తుల ఐక్యతతో విశాలమైన బసవ భవన్ నిర్మాణం చేసుకున్నామని, లింగ బలిజ కులాన్ని ఓబీసీ జాబితాలో చేర్చే వరకు సంఘటితమై పోరాడాలని పిలుపునిచ్చారు. బసవ భవన్ అభివృద్ధికై అందరు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అంతకుముందు సంఘ ఆర్థిక నివేదిక, సభ్యుల ఓటరు జాబితా, పట్టణ కమిటీ నిర్వాహణ పై సుధీర్ఘ చర్చ జరిగింది. ఈ కార్యక్రమంలో వజ్రలింగం, పోకలు శివుడు, వీరేశలింగం, శెట్టి చంద్రశేఖర్, లింగంపల్లి చంద్రశేఖర్, రాజేంద్ర ప్రసాద్, పోకల మల్లేష్, శర్వణ్ణ,విజయ్ కుమార్, రవీందర్,రాజసింహుడు,రాజ్ కుమార్ పాల్గొన్నారు. పట్టణ నూతన కమిటీ ఎన్నిక:: సమావేశ అనంతరం పట్టణ వీరశైవ లింగాయత్ లింగ బలిజ సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గౌరవాధ్యక్షుడు రుద్రంకి వజ్రలింగం, అధ్యక్షుడు పోకల మల్లేష్, ప్రధాన కార్యదర్శి ఆవిటి శంకర్ లింగం, కోశాధికారి కనిశెట్టి విజయ్ కుమార్ లను ఎన్నుకున్నారు.

## దళిత బిడ్డలకు దళితబంధు ఇచ్చిన ఘనత కె.సి.ఆర్... దుర్గంధ కందకాన్ని వాణిజ్యకేంద్రంగా మలచిన ఘనత నిరంజన్ రెడ్డి : పలుస.రమేష్ గౌడ్ పట్టణ అధ్యక్షులు.



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆదేశం మేరకు ఆదివారం రోజు16,21వార్డులో బి.ఆర్.ఎస్ శ్రేణులు విస్తృతంగా పర్యటించి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు.ఏ ఇంటికి వెళ్ళినా కె.సి.ఆర్ హయంలోనే మాకు సంక్షేమ పథకాలు అందాయని గారడి మాటలు చెప్పిన కాంగ్రెస్ పార్టీని నమ్మి మోసపోయామని ప్రజలు దుమ్మెత్తిపోశారు ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు పలుస.రమేష్ గౌడ్, సోషల్ మీడియా జిల్లా ఉపాధ్యక్షులు మంద.రాము మాట్లాడుతూ దేశంలోనే దళితులకు దళిత బంధు పథకం ప్రవేశపెట్టి దళితుల అభ్యున్నతికి పాల్పడిన మాహా నాయకుడు కె.సి.ఆర్ అని కొనియాడారు.మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్ని సామాజిక వర్గాలతో సమానంగా దళితులు ఎదగాలని దళితవాడలను ప్రత్యేక నిధులు తెచ్చి సి.సి.రోడ్లు,మిషన్ భగీరథ నీళ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు,యువకులకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించారని అన్నారు.దళిత వార్డులను అనుకోని ఉన్న కందకం దుర్గంధం వెదజల్లేది అటువంటి కందకాని ప్రత్యేక శ్రద్ధపెట్టి పరిశుభ్రం చేసి ఒక వాణిజ్యకేంద్రంగా తీర్చిద్ది అక్కడ ఉన్న ప్రజల జీవన ప్రమాణాలు,ఆదాయ మార్గాలు కల్పించే దిశగా నిరంజన్ రెడ్డి కృషి చేసినారని అన్నారు.అభివృద్ధి చెందిన వార్డులకు ధీటుగా దళిత వార్డులు అభివృద్ధి చెందాలంటే మరోసారి మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి నాయకత్వాన్ని బలపరచాలని రమేష్ గౌడ్ పిలుపునిచ్చారు. ఈ పర్యటనలో జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్, పట్టణ ప్రధాన కార్యదర్శి గంధం. పరంజ్యోతి, డాక్టర్.డ్యానియల్, వార్డ్ అధ్యక్షులు ధ్యారపోగు, తిరుపతయ్య, గంధం, విజయ్, గొర్ల, బాలయ్య, బొజ్జిరెడ్డి, ఖలీల్, ఆస్లామ్, మాజీ కౌన్సిలర్స్ బండారు, కృష్ణ, ఉంగ్లం, తిరుమల్, నాగన్న యాదవ్, గులాం ఖాదర్ ఖాన్, షేక్.జహంగీర్, ఇమ్రాన్, సూర్యవంశం, గిరి, సునిల్ వాల్మీకి, నందిమల్ల, రమేష్, గోకం, శివయు గంధర్ రెడ్డి, సూర్యవంశం, మునికుమార్, బొడ్డుపల్లి, సతీష్, అనపటి, రాము, అలీం, ఎం.డి.మహబూబ్, ఖాదర్, కుమ్మరి, రామస్వామి, ఖాదర్భ, తోట శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# 42% బీసీ రిజర్వేషన్లలో 10% ముస్లింలకు పంచుతామంటే జరిగేది యుద్ధమే :

## - బిజెపి రాష్ట్ర అధ్యక్షులుఎన్.రామచంద్రరావు, ఎంపీ డీకే అరుణమ్మ



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** ఆదివారం రోజు లక్ష్మి కృష్ణ గార్డెన్స్ లో బిజెపి జిల్లా అధ్యక్షులు డి.నారాయణ అధ్యక్షతన స్థానిక సంస్థల ఎన్నికల జిల్లా కన్వీనర్ మెంటే పల్లి పురుషోత్త రెడ్డి సమన్వయంతో వనపర్తి నియోజకవర్గ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించడం జరిగింది. గద్వాల మీదుగా జిల్లా కేంద్రానికి చేరుకున్న బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచంద్ర రావు కి మర్రి కుంట ఎకో పార్కు దగ్గర జిల్లా అధ్యక్షులు డి.నారాయణ ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికి పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ తీస్తూ చత్రపతి శివాజీ చౌరస్తాలో పట్టణ ప్రధాన కార్యదర్శి అరవింద్ నేతృత్వంలో రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచంద్రరావు మరియు ఎంపీ డీకే అరుణమ్మ మాజీ ఎంపీ పోతుగంటి రాములు ఎంపీ అభ్యర్థి భరత్ ప్రసాద్ జిల్లా అధ్యక్షులు నారాయణను భారీ క్రేన్ ద్వారా .గజమాలతో స్వాగతించడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి రాష్ట్ర అధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ ఎన్.రామచంద్రరావు మహబూబ్నగర్ పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణమ్మ పాల్గొనడం జరిగింది. ముఖ్యఅతిథి బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రామచంద్రరావు మాట్లాడుతూ ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో వేలాదిమంది చదువుకున్న యువత నిరుద్యోగులుగా నోటిఫికేషన్ల కొరకు జాబ్ మేళాల కొరకై పట్టాలు చేత పట్టుకుని తిరుగుతున్నారని ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ జాబ్ క్యాలెండర్ ఏమైందని కాంగ్రెస్ పార్టీ ఇప్పటిదాకా ఎన్ని ఉద్యోగాలు ఇచ్చిందో శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో స్కూల్ కాలేజీలలో గంజాయి మత్తు పదార్థాలు మాదకద్రవ్యాలు విచ్చలవిడిగా దొరకడం వల్ల యువత పెడదారి పడుతున్నారని డ్రగ్స్ పై కఠిన చర్యలు తీసుకుంటానన్న రేవంత్ రెడ్డి యువకులను మాదక దవ్యాలకు బానిసలుగా చేసి రాష్ట్రాని గా మాదకద్రవ్యాలకు తెలంగాణగా మారుస్తున్నారని ధ్వజమెత్తారు. తెలంగాణ రాష్ట్రం కాంగ్రెస్ టిఆర్ఎస్ పార్టీల జాగీర్ కాదని పార్లమెంట్లో తెలంగాణ బిల్లు సమయంలో టిఆర్ఎస్ పార్టీ కున్న ఇద్దరి ఎంపీలు కూడా ఓటింగ్లో పాల్గొనలేదని కాంగ్రెస్ పార్టీకి మెజారిటీ లేకునా బిజెపి పార్టీ సంపూర్ణ మద్దతుతోనే బిల్లు పాస్ అయి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భవించింది అనే విషయాన్ని గుర్తుంచుకోవాలని పేర్కొన్నారు అడ్డగోలు హామీలతో అధికారంలోకి వచ్చి రాష్ట్ర ప్రజలకు నమ్మకద్రోహం చేశారని టీఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీకి ప్రత్యామ్నాయంగా ప్రజలు బిజెపి పార్టీ వైపు చూస్తున్నారని ప్రధాని నరేంద్ర మోడీ 11 ఏళ్ల అవినీతిరహిత పాలన వికసిత్ భారత్ లక్ష్యాన్ని గడపగడపకు తెలియజేసి స్థానిక ఎన్నికల్లో బిజెపికి ఘనవిజయం సాధించి పెట్టాలని చెబుతూ కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిన బీసీలకు 42% రిజర్వేషన్లపై బిజెపి కాంగ్రెస్ పార్టీని ఎక్కడికక్కడ నిలదీస్తుందని బీసీల 42% రిజర్వేషన్లలో ముస్లింలకు 10%ఇవ్వడం బిజెపి పార్టీ వ్యతిరేకిస్తుందని గతంలో కాంగ్రెస్ ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి రిజర్వేషన్ ఇస్తేనే హైకోర్టు కొట్టి వేసిందని రాబోయే డబుల్ ఇంజన్ బిజెపి ప్రభుత్వంలో ముస్లింలను కలపకుండా 42% రిజర్వేషన్ కేవలం బీసీలకే అమలు చేస్తామని హామీ ఇచ్చారు. మహబూబ్ నగర్ పార్లమెంట్ సభ్యురాలు మాజీ మంత్రివర్యులు డీకే అరుణమ్మ మాట్లాడుతూ పేద ప్రజలత ఆర్థికంగా ఎదగాలని ఆర్థికంగా ఎదిగిన రోజే పేదరికం పోయి ఆర్థిక సమానత్వంసాధ్యమవుతుందని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వికసిద్భారత్ లక్ష్యంతో పేదలకు మహిళలకు యువకులకు రైతులకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని విద్యారంగం వైద్యానికి అధిక ప్రాధాన్యతనిస్తూ పట్టణాలతో సమానంగా గ్రామాల అభివృద్ధిని కూడా అత్యధిక కేటాయిస్తున్నారని కరోనా సమయము నుండి నేటి వరకు 80 కోట్ల మంది ప్రజలకు ఉచితంగా ఐదు కిలోల బియ్యం పంపిణీ చేస్తున్నారని ప్రతి రైతుకుపీఎం కిసాన్ సన్మానిది 6000/ఏ ఇస్తూ చరిత్రలోనే అత్యధికంగా రైతులకు మద్దతు ధర 2360/- మరియు ఎరువులకు ఇచ్చే సబ్సిడీతో ప్రతి రైతుకు ఎకరానికి 21000/-సాయం నరేంద్ర మోడీ అందిస్తున్నాడని ఈ విషయాలను ప్రతి కార్యకర్త ప్రతి రైతుకు తెలియజేయవలసిన ఆవశ్యకత ఉందని ఈనాడు ఏ గ్రామానికి పోయిన ప్రజలంతా బిజెపి వైపు చూస్తున్నారని తెలంగాణలో కూడా బిజెపి అధికారంలో రావాలని ప్రజలనుకుంటున్నారని దానికి బీజం వేయాలంటే స్థానిక సంస్థల ఎన్నికల్లో వార్డు మెంబర్లు సర్పంచ్ ఎంపీటీసీ జడ్పిటిసి ఎంపీపీ జిల్లా పరిషత్ చైర్మన్ కౌన్సిలర్ మున్సిపల్ చైర్మన్ లను అత్యధికంగా బిజెపి గెలవాలని పదేండ్ల అవినీతి టిఆర్ఎస్ పార్టీని ఇంటికి పంపించారని 421 హామీలతో అధికారంలోకి వచ్చి 20 నెలలైనా మాటలు తప్ప రేవంత్ చేతుల్లో లేదని రెండు వేల పెన్షన్ 4000 చేస్తాం ప్రతి ఆడబిడ్డకు 2500 ఇస్తాం కళ్యాణ లక్ష్మి స్కీం ద్వారా లక్ష రూపాయలతో పాటు తులం బంగారం నిరుద్యోగ యువతకు ప్రతినెల 4 నిరుద్యోగ భృతి డిగ్రీ చదివే అమ్మాయిలకు ఉచిత స్కూటీ ఎస్సీ ఎస్టీలకు అధిక శాతం నిధులు ఇస్తామని రైతు భరోసా రైతులకు రైతు కూలీలకు కౌలు రైతులకు ఏడాదికి 15000 రెండు లక్షల రుణమాఫీ మొదలగు కాంగ్రెస్ వైఫల్యాలను మరియు కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను గడపగడపకు చేరవేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో ఉమ్మడి జిల్లాలో భారతీయ జనతా పార్టీ జెండా ఎగురవేయాలని పిలుపునిచ్చారు.

సమావేశంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రామచంద్ర రావు పార్లమెంటు సభ్యురాలు డీకే అరుణమ్మ మాజీ ఎంపీ పోతుగంటి రాములు జాతీయ ఓబీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి గత ఎన్నికల్లో నాగర్ కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి పోతుగంటి భరత్ ప్రసాద్ మాజీ శాసనసభ్యులు డా.రావుల రవీంద్రనాథ్ రెడ్డి జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ ఆర్ లోకనాథ్ రెడ్డి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సబిరెడ్డి వెంకటరెడ్డి అయ్యగారి ప్రభాకర్ రెడ్డి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మున్నూరు రవీందర్ గౌని హేమారెడ్డి మోర్చాల రాష్ట్ర నాయకులు బి శ్రీశైలం జ్యోతి రమణ చిత్తారి ప్రభాకర్ కదిరే మధు అలివేలమ్మ జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కల రామన్ గౌడ్,సర్పంచ్ల సంఘం మాజీ రాష్ట్ర అధ్యక్షులు స్థానిక సంస్థల ఎన్నికల జిల్లా కన్వీనర్ మెంటే పల్లి పురుషోత్తం రెడ్డి,అసెంబ్లీ కన్వీనర్ శ్రీనివాస్ గౌడ్,జిల్లా నాయకులు సుమిత్రమ్మ కుమారస్వామి వెంకటేశ్వర రెడ్డి బాశెట్టి శ్రీను సీతారాములు పెద్దిరాజు బోయల రాము శివారెడ్డి తిరుమలేష్ బాబురావు రాఘవేందర్ గౌడ్ అశ్విని రాధా ఎండి ఖలీల్ రవి నాయక్ ప్రవీణ్ కుమార్ రాజశేఖర్ గౌడ్ వెంకటేష్ తిరుపతిరెడ్డి చెన్నయ్య బుచ్చిబాబు గౌడ్ నాగరాజు క్రాంతి నాయుడు బాలు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సమస్యలతో చెన్నారం గ్రామం, మాజీ సర్పంచ్ రమేష్



**రేవల్లీ మేజర్ న్యూస్ :** చెన్నారం గ్రామంలో ఉన్న విద్యుత్ సబ్ స్టేషన్ లో ప్రతి రోజు విద్యుత్ అంతరాయం లతో గ్రామ ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. రైతులు వరినాట్లు వేస్తున్న సమయంలో ఇలా ప్రతిరోజు విద్యుత్ అంతరాయం లు ఉండడం వెనక అధికారుల నిర్లక్ష్యం ఉందని, గ్రామ మాజీ సర్పంచ్ రమేష్ అన్నారు. కనీసం గ్రామంలో సబ్ స్టేషన్ ఉండి కూడా గ్రామానికి సపరేట్ ఏ బి సుచ్ లేదని విద్యుత్ అధికారులు ఉండి లాభం ఏంటో ప్రజలకు అర్థం కావడం లేదన్నారు.గతంలో బి ఆర్ ఎస్ ప్రభుత్వంలో ఒక్కరోజు కూడా పవర్ కట్ కాలేదని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంలో రోజు లో ప్రతి గంట గంటకు విద్యుత్ అంతరాయం అయితుంది అంటేనే ప్రజలకు అర్థం అవుతుంది.ముందే వర్షాకాలం రాత్రిళ్ళు విద్యుత్ లేక దోమలు, పాములతో గడపాల్సి వస్తుంది.ఇప్పుడు ఈ సమస్య ఇలాగే కొనసాగితే బి ఆర్ ఎస్ పార్టీ తరుపున భారీ ఎత్తున రైతులు మరియు గ్రామ ప్రజలతో ధర్నా నిర్వహిస్తాం అని విద్యుత్ అధికారులను హెచ్చరిస్తున్నాం. దయచేసి ఏ ఇ శ్రీశైలం చెన్నారం గ్రామానికి వచ్చి గ్రామానికి సపరేట్ ఏబి సుచ్ ఏర్పాటు చేయాలని, అలాగే మళ్ళీ మళ్ళీ విద్యుత్ అంతరాయం సమస్య రాకుండా పరిష్కరించాలని కోరుతున్నాం. మీరు పరిష్కారం చూపని యెడల ఈ గ్రామ సమస్య కాస్త జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లాడానికి కూడా మేము వెనక్కి తగ్గాం అని హెచ్చరిస్తున్నాం. అలాగె చెన్నారం సబ్ స్టేషన్ లొ కనీస మౌలిక వసతులు లేక తిక్క చెట్లు, చెత్త చేదారంతో నిండి పడుపడ్డ ప్రదేశంలాగా తయారు అయిందని తెలిపారు.

## రాచాల యుగంధర్ గౌడ్ కు డాక్టరేట్ ఇవ్వటం హర్షణీయం



**మదనాపురం మేజర్ న్యూస్:** బీసీ పొలిటికల్ జెఏసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ కి హెచ్ఎస్సీ యూనివర్సిటీ వారు గౌరవ డాక్టరేట్ ప్రధానం చేయడంపై జెఏసి మదనాపూర్ మండల అధ్యక్షుడు మహేందర్ నాయుడు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా వివిధ రంగాల్లో విశిష్ట సేవలందించిన పలువురు ప్రముఖులకు ఈ గౌరవ డాక్టరేట్లను ప్రధానం చేయగా, తెలంగాణ రాష్ట్రం నుంచి రాచాల యుగంధర్ గౌడ్ ను సామాజిక సేవ విభాగంలో ఎంపిక కావడం, వనపర్తి జిల్లాతో పాటు రాష్ట్రానికే గర్వకారణమన్నారు. ముమ్ముందు ఇంకా ఎన్నో గొప్ప కార్యక్రమాలు చేసే ఉన్నత స్థానానికి చేరుకోవాలని ఆకాంక్షించారు.

## శ్రీ మంజునాథ శారీ సెంటర్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే సతీమణి బండ్ల జ్యోతి



**గద్వాల ప్రతినిధి మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రంలోని బీరెల్లి రోడ్ బసవన్న చౌరస్తాలో గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి సతీమణి బండ్ల జ్యోతి శ్రీ మంజునాథ శారీ సెంటర్ మరియు లేడీస్ కార్నర్ ను ప్రారంభించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ డైరెక్టర్ రాధ రెడ్డి, మాజీ కౌన్సిలర్ లక్ష్మి నర్సమ్మ లక్ష్మి కాంత రెడ్డి, సీనియర్ నాయకులు నాగులు యాదవ్, రామయ్య శెట్టి, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గుబ్బడిగుచ్చతండాలో లోపించిన పారిశుధ్యం



**నవాబుపేట్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కిషన్ గూడా గ్రామపంచాయతీ పరిధిలోని గుబ్బడి గుచ్చ తండాలో పారిశుద్ధ్య లోపంతో విషజ్వరాలు సోకి గిరిజనులు తల్లడిల్లుతున్నారు. తండాకు చెందిన ముగ్గురికి డెంగీ లక్షణాలతో జిల్లా ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటున్నారు.తండాకు సమీపంలో కోళ్ల ఫారాలు ఉండటం వలన విపరీతమైన ఈగలు ఉన్నాయి.గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు నీరు నిల్వ కారణంగా దోమల బెడద ఎక్కువైందని,మండల ప్రాథమిక వైద్య కేంద్రం సిబ్బంది శని,ఆదివారాలు తండాలో పర్యటించి దోమల నివారణకు చర్యలు చేపట్టారు.ప్రభుత్వ అధికారులు తక్షణమే స్పందించి జిల్లావైద్యుల చేత గిరిజనులకు అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించి,అవసరమైన మందుల, చికిత్స అందించాలని,మాజీ వార్డ్ మెంబర్ దేవమ్మ గోపాల్ నాయక్, గ్రామస్తులు కోరారు.

## దేవరకద్ర ప్లై ఓవర్ బ్రిడ్జి పై ప్రమాదకరంగా గుంతలు





**దేవరకద్ర మేజర్ న్యూస్ :** దేవరకద్ర మండల కేంద్రంలోని ప్లైఓవర్ బ్రిడ్జి పై ప్రమాదకరంగా గుంతలు ఏర్పడ్డాయి. ముందే వర్షాకాలం కావడంతో ప్రయాణికులు వెళ్లడానికి ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని టూవీలర్ బైకులు గుంతలో స్కిడ్ అయి కొందరు కింద పడ్డామని తెలియజేస్తున్నారు కావున స్థానికులు మున్సిపాలిటీ అధికారులు గమనించి. ప్రమాదకరంగా ఏర్పడ్డ గుంతలను. వర్క్ చేయించి ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని స్థానిక ప్రజలు ప్రయాణికులు కోరుతున్నారు.

## కే ఎల్ ఐ డీ 82 కాల్వను పరిశీలించిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



**వెల్దండ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని గుండాల సమీపంలో ఉన్న కే ఎల్ ఐ డీ 82 కాలువను కాంగ్రెస్ పార్టీ నాయ కులతో కలిసి .ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి. ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మె ల్యే మాట్లాడుతూ గత వారం రోజుల క్రింద కొల్లా పూర్ దగ్గర మంత్రి తో .కలిసి సాగునీరును విడు దల చేసామని తెలిపారు.కాలువల గుండా ఉన్న ముళ్ళ చెట్లను తొలగించే కార్యక్రమం చేప ట్టా మని తెలిపారు.అతి తొందరలోనే సాగు నీరు మండలానికి చేరుతుందని రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని అన్నారు.ఈ కార్య క్రమంలో కల్వకుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ .వావిళ్ళ ఉమా సంజీవ్ యాదవ్ .మాజీ సర్పంచ్ ఎన్నం భూపతిరెడ్డి. ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణ. కిసాన్ సెల్ తాలూ కా అధ్యక్షులు పర్వత్ రెడ్డి. సింగల్ విండో డైరెక్టర్ .వెంకటయ్య గౌడ్. కాంగ్రెస్ నాయకులు అలీ. రషీద్ .పుల్లయ్య. శేఖర్. హరి కిషన్. అరుణ్ నాయక్. అంజయ్య. ఆంజనేయులు. రైతులు నాయకులు తదితరులు ఉన్నారు.

## గద్దర్ విగ్రహ కరపత్రల ఆవిష్కరణ చేసిన ఎమ్మెల్యే.



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి పట్టణంలోని తాహాసిల్దార్ కార్యాలయం ఎదుట ఆగస్టు 10న ప్రజా యుద్ధనౌక గద్దర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి హాజరుకావాలని కోరుతూ ఆదివారం గద్దర్ విగ్రహ నిర్మాణ కమిటీ సభ్యులు హైదరాబాదులోని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం గద్దర్ విగ్రహ కరపత్రాలను ఎమ్మెల్యే చేతుల మీదుగా ఆవిష్కరించారు, ఈ కార్యక్రమంలో గద్దర్ విగ్రహ నిర్మాణ కమిటీ సభ్యులు అడ్వకేట్ లక్ష్మణ శర్మ, గద్దర్ విగ్రహ కమిటీ చైర్మన్ పరుశ పాకుల శేఖర్, గద్దర్ సోషల్ మీడియా ఇంచార్జి సినీయర్ నాయకులు జి సుధాకర్, కళాకారులు బొల్లె జగన్, పాలా ది జంగయ్య, రేణుక, సైదులు, నిరంజన్, వెంకటేష్, తదితరులు ఉన్నారు.

## శ్రీ తిమ్మప్ప స్వామిని దర్శించుకున్న బాలనటి



**మల్దకల్ మేజర్ న్యూస్:** ఆదిశిలా క్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని బింబిసారా సినిమా, మాటీవీలో చిన్ని, ముక్కుపుడక టీవీ సీరియల్ లో నటించిన బాలనటి శ్రీదేవి మల్దకల్ శ్రీ తిమ్మప్ప స్వామి దేవాలయాన్ని సందర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉప్పల్లో ఎంగేజ్మెంట్ కార్యక్రమానికి వెళ్లి వస్తుండగా కుటుంబ సభ్యులతో కలిసి మల్దకల్ రావడం జరిగిందని బాలనాటి తెలిపింది.

# గురుకుల పాఠశాల విద్యార్థిని లకు అస్వస్థత

- పరామర్శించిన స్థానిక ఎం ఎల్ ఏ . డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డి
- మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు
- వివిధ విద్యార్థి సంఘాలు



**నాగర్ కర్నూల్, మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రంలో ఉయ్యాల వాడలో ఉన్న మహాత్మా జ్యోతిబాపులే బాలికల గురుకుల పాఠశాల లో శనివారం రాత్రి బోజనము చేసిన విద్యార్థి నిలు అస్వస్థత కు గురి కావడం వల్ల హాస్టల్ సిబ్బంది వెంటనే స్పందించి జిల్లా కేంద్రంలో ని ప్రభుత్వం వైద్యశాల కు తరలించి రాత్రంతా చికిత్స చేయిం చారు తెల్లవారుజామున కొంత మంది విద్యార్థిని లు కొలుకొగా మరి కొందరు విద్యార్థినిలు హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు విషయం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డి హుటాహుటిన జిల్లా ఆస్పత్రి కి చేరుకొని చికిత్స పొందుతున్న విద్యార్థి నిలను పరామర్శించారు హాస్పిటల్ సూపరింటెండెంట్ తొ కలిసి అస్వస్థత కు గురైన విద్యార్థిని లకు మెరుగైన వైద్యం అందించాలని ఆయన ఆదేశించారు అనంతరం ఉయ్యాల వాడలో ఉన్న మహాత్మా జ్యోతి బాపూలే గురుకుల పాఠశాల కు వెళ్ళి విద్యార్థి నీలకు ధైర్యం కలిగించి వారితో పాటు మధ్యహ్నం బొజనం చేశారు అదేవిధంగా విషయం తెలుసుకున్నజిల్లా మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రభుత్వం వైద్యశాల కు చేరుకుని అస్వస్థత కు గురైన విద్యార్థిని లను పరామర్శించారు. బిఆర్ఎస్ నేత మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు నాగర్ కర్నూల్ మాజి ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి, అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు, జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, మాజీ మంత్రి నాగం జనార్దన్ రెడ్డి లు హాస్పిటల్ కు చేరుకుని అస్వస్థత కారణంగా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థి నిలను పరామర్శించారు అనంతరం ఉయ్యాల వాడలో ఉన్న మహాత్మా జ్యోతి బాపూలే గురుకుల పాఠశాల కు వెళ్ళి అక్కడి పరిస్థితిని పరిశీలించారు మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు విద్యార్థిని లకు అందించిన ఆహారం గురించి తెలుసుకున్నారు గురుకుల పాఠశాలలో వ్యవస్త నిర్వీర్యం అయ్యిందని ప్రభుత్వం పై మండిపడ్డారు వివిధ విద్యార్థి సంఘాలు పలుప్రజా సంఘాలు నేతలు విద్యార్థి నిలను పరామర్శించారు.

# సగరుల అభివృద్ధికి కృషి చేస్తా

- ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి....



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** సగరుల అభివృద్ధికి తాను ఎల్లవేళలా తోడ్పాటును అందిస్తానని వనపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు ఇటీవల జరిగిన సగరుల జిల్లా కమిటీ ఎన్నికలలో నూతన ఎన్నికైన జిల్లా అధ్యక్ష కార్యదర్శులకు ఏర్పాటు చేసిన సన్మాన సభ కార్యక్రమానికి, వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి దేవరకద్ర శాసనసభ్యులు మధుసూదన్ రెడ్డి హాజరయ్యారు ముందుగా జిల్లా అధ్యక్షులు తిరుపతయ్య సాగర్ తో పాటు కమిటీ సభ్యులను వారు పుష్పగుచ్చాలతో శాలువాలతో సన్మానించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మెగా రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వనపర్తి నియోజకవర్గం లో సగరులకు ప్రత్యేక గుర్తింపు వచ్చిందని జిల్లా గ్రంథాలయ అధ్యక్షునిగా గోవర్ధన సాగర్ వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా చీర్ల చందర్ , పలువురు కౌన్సిలర్లను, నాయకులకు సముచిత స్థానాలు కల్పించి గౌరవిస్తున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు నాటి దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో సగరులకు గౌరవం దక్కిందని, అలాగే నేడు తిరిగి ఆ గౌరవం సగరులందరూ పొందుతున్నారని ఎమ్మెల్యే అన్నారుగడిచిన పదేళ్ల బిఆర్ఎస్ కాలంలో సగరులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని ఆయన పేర్కొన్నారు రాహుల్ గాంధీ చేపట్టిన పాదయాత్రలో అన్ని కులాలకు సంబంధించిన ఇబ్బందులను నేరుగా చూశారని ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని నేడు తెలంగాణ రాష్ట్రంలో చేపట్టిన కులగనన ప్రాతిపదికన సగరులకు దక్కాల్సిన అన్ని రకాల పదవులు దక్కుతాయని ఆయన అన్నారు వనపర్తి నియోజకవర్గం పరిధిలోని సగరుల సమస్యలను తాను పూర్తిస్థాయిలో పరిష్కరిస్తానని, కమ్యూనిటీ హాల్ నిర్మాణంతోపాటు వనపర్తి మినీ ట్యాంక్ బండ్ నల్లచెరువు కట్టపై సగరుడి విగ్రహావిష్కరణ చేపట్టనున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు మెడికల్ కళాశాల నిర్మాణంలో భూములు కోల్పోయిన ప్రతి ఒక్కరికి ఇళ్ల పట్టాల అందిస్తామని ఎమ్మెల్యే భరోసా కల్పించారు ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాల చైర్మన్ గోవర్ధన్ సాగర్ ,వనపర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌరవ సత్యం సాగర్, జిల్లా ప్రధాన కార్యదర్శి గొబ్బూరి చంద్రయుడు సాగర్, జిల్లా కోశాధికారి గుంటి సత్యం సాగర్,రాష్ట్ర సగర సంగం గౌరవ అధ్యక్షులు ముత్యాల హరికృష్ణ సాగర్, రాష్ట్ర సగర సంగం ముఖ్య సలహాదారుడు ఆర్పి ఆంజనేయులు సాగర్, యాదాద్రి సగర సంగం అధ్యక్షులు కెపి రాములు సాగర్, యాదాద్రి సంఘం గౌరవ అధ్యక్షులు బంగారు నరసింహ సాగర్, సగర సంగం మాజీ కార్పొరేటర్ దేవరకద్ర బాలన్న సాగర్, రాష్ట్ర సగర సంగం ఉపాధ్యక్షులు చిలుక సత్యం సాగర్, యాదాద్రి సంఘం ఉపాధ్యక్షులు పల్లె సత్యనారాయణ, రాష్ట్ర సగర సంఘం సముక్త కార్యదర్శి విష్ణు సాగర్, గ్రేటర్ హైదరాబాద్ సగర సంగం అధ్యక్షులు రవి సాగర, గ్రేటర్ హైదరాబాద్ జనరల్ సెక్రెటరీ ఆవుల వెంకట్ రాములు సగర, వనపర్తి జిల్లా ఉద్యోగుల సంఘం అధ్యక్షులు రావుల నాగరాజ సగర, జిల్లా ఉద్యోగుల సంఘం వేముల రాములు సగర, రాష్ట్ర శారదగా మహిళా అధ్యక్షురాలు మహేశ్వరి సాగర్, వనపర్తి పట్టణ సాగర సంఘం అధ్యక్షులు చీర్ల గోవర్ధన్ సాగర్, వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి చీర్ల జనార్ధన్ సాగర్, వనపర్తి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చందర్ సాగర్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ చీర్ల సత్యం సాగర్, పాన్గల్ మండల్ టిఆర్ఎస్ అధ్యక్షులు వీరాసాగర్, తదితరులు సాగర్ లు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాలలో విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి పరిశీలించిన రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జి చిన్నారెడ్డి



**నాగర్ కర్నూల్, మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జి చిన్నారెడ్డి ఆదివారం సాయంత్రం నాగర్కర్నూల్ జిల్లా మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలను సందర్శించారు. అస్వస్థతకు గురైన విద్యార్థుల వివరాలను తెలుసుకొని, ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని ఆరా తీశారు. విద్యార్థులకు ఇలాంటి సమస్యలు మళ్లీ రాకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని గురుకుల పాఠశాల ప్రిన్సిపల్‌కు సూచించారు. విద్యార్థులకు మెరుగైన వసతులు, నాణ్యమైన భోజనం అందించాల్సిన అవసరాన్ని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తూ, విద్యార్థుల వసతులపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నట్లు తెలిపారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థులకు మెరుగైన వైద్య సదుపాయాలు అందించాలని డిఎంహెచ్వో స్వరాజ్యలక్ష్మికి ఆదేశించారు. ఈ సందర్భనలో అదనపు కలెక్టర్లు అమరేందర్, దేవ సహాయం, బీసీ గురుకుల పాఠశాలల కార్యదర్శి సైదులు, డిఎంహెచ్వో స్వరాజ్యలక్ష్మి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

వనపర్తి జిల్లా :
పాన్‌గల్, పెబ్బేరు, ఖిల్లఘణపురం, కొత్తకోట, వీపనగండ్ల, వనపర్తి క్రైమ్, ఆత్మకూర్, ఏదుల

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు
సంప్రదించాల్సిన నెంబరు
9948271112